

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




పాఠశాల విద్యలో భారీ సంస్కరణలు

5




వెల్దీ, హెల్దీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్‌టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించాం. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీ4) విధానం ద్వారా నిరుపేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త రావాలనేది నా సంకల్పం. 2047 నాటికి ఇది తప్పక నెరవేరుతుంది.

-సీఎం చంద్రబాబు



## రాష్ట్రం దశ దిశ మార్చేందుకే..

# స్వర్ణాంధ్ర- 2047

- తెలుగు జాతిని అగ్రప్రధాన నిలపడమే ఏకైక లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు ప్రధానంగా రెండు
- రాష్ట్ర జీడీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలి
- తలసరి ఆదాయం 42 వేల డాలర్లు కావాలి
- అగ్రిటెక్ విధానాలతో రైతులకు న్యాయం చేస్తాం
- పరిశ్రమలు ఎక్కడొచ్చినా రైతుకు భాగస్వామ్యం
- క్లీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలని సంకల్పం
- విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు
- అధికారం- అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి
- 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు
- రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ..
- సంకల్ప సిద్ధికి ప్రజలంతా చేతులు కలపాలి
- రాష్ట్రాభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అవసరం
- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో సీఎం చంద్రబాబు



2

ప్రపంచంలోని తెలుగుజాతిని సమున్నత స్థానంలో నిలపడమే నా లక్ష్యం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో నా సంకల్పానికి బీజం పడింది. అధికారంలోకి వచ్చిన ఆర్నెలల్లో విధ్వంస రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ.. విజన్ డాక్యుమెంట్ తేవడం కూటమి అకుంఠిత దీక్షకు నిదర్శనం. ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు. తెలుగు నేల ఔన్నత్యానికి, తెలుగు జాతి మేధో సంపత్తికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన విజన్-2020 స్ఫూర్తితో మరో గొప్ప దార్శనిక కొనసాగింపు డాక్యుమెంటే స్వర్ణాంధ్ర-2047.

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



భవిష్యత్‌ను అంచనా వేయడంలో సీఎం చంద్రబాబు దూరదృష్టి అనన్య సామాన్యం. స్వర్ణాంధ్ర- 2047 విజన్ డాక్యుమెంట్ సీఎం మార్క్. దీంతో.. వికసిత భారత్‌లో ఏపీది అగ్రస్థానం కావడం ఖాయం. రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం. వ్యవస్థల బలోపేతంతో ప్రజలకు మేలే జరుగుతుంది. శక్తి, సంపద, సమగ్రాభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం.

-ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్



## ముగ్గురూ.. ఏకగ్రీవం

రాజ్యసభలో మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌బాబు, ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువపత్రాలు అందజేశారు. వైసీపీ తరఫున గతంలో రాజ్యసభకు ఎన్నికైన బీద, కృష్ణయ్య, మోపిదేవి వెంకట రమణ.. ఆ పార్టీ అధినేత జగన్‌రెడ్డి విధానాలు నచ్చక పదవులకు, పార్టీకి రాజీనామా చేయడం తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీద టీడీపీ తరఫున, కృష్ణయ్య బీజేపీ తరఫున తిరిగి రంగంలోకి దిగగా, మోపిదేవి స్థానంలో టీడీపీ తరఫున సానా సతీష్ బరిలో నిలిచారు.



వైసీపీ నేతల వేధింపులకు

## కుమారుడి ఆత్మహత్య

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
మంత్రి నారా లోకేష్‌కు మృతుడి తల్లి వినతి
మున్నూరు కాపులకు కులధృవీకరణ జారీ చేయాలి
51వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ హామీ

6



## అల్లు అర్జున్ అరెస్టు

చిక్కడ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
అక్కడ నుండి చంచల్‌గూడ జైలుకు
బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ఊరట
ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి
మధ్యంతర బెయిల్ మంజూరు

9



నేడు విజయవాడలో

## ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు

- సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య రాక
- అన్నగారి అంతరంగం 'తారకరామం' పుస్తకావిష్కరణ
- ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్ వెల్లడి

8

చైతన్యరథం

## రాష్ట్రం దిశ దశ మార్చేందుకే..

# స్వర్ణాంధ్ర-2047

- తెలుగు జాతిని అగ్రపథాన నిలపడమే ఏకైక లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల ప్రధానంగా రెండు
- రాష్ట్ర జీడీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలి
- తలసరి ఆదాయం 42 వేల డాలర్లు కావాలి
- అగ్రిటెక్ విధానాలతో రైతులకు న్యాయం చేస్తాం
- పరిశ్రమలు ఎక్కడొచ్చినా రైతుకు భాగస్వామ్యం
- క్లీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలని సంకల్పం
- విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు
- అధికారం- అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి
- 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు
- రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ..
- సంకల్ప సిద్ధికి ప్రజలంతా చేతులు కలపాలి
- రాష్ట్రాభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అవసరం
- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో సీఎం చంద్రాబాబు



విజయవాడ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ దశ దిశను మార్చేలా స్వర్ణాంధ్ర - 2047 విజన్‌ను ఆవిష్కరించినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రపంచంలోని తెలుగుజాతిని ఉన్నత స్థానంలో నిలపడమే తన లక్ష్యంగా ప్రకటించుకున్నారు. తన లక్ష్యానికి స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో బీజం పడిందని అంటూ.. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ విజన్ డాక్యుమెంట్ తేవడం తమ అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు. ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. 'చారిత్రక సమావేశానికి హాజరైన అందరికీ ధన్యవాదాలు. మనందరం గర్వపడే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటాం. అప్పటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ -2047ను కేంద్రం తీసుకొచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర-2047ను విజన్ డాక్యుమెంట్ రూపొందించుకోవడం జరిగింది' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### విజన్-2020 స్ఫూర్తి

తెలుగు నేల ఔన్నత్యానికి, తెలుగు జాతి మేధో సంపత్తికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిపెట్టిన విజన్-2020 స్ఫూర్తితో మరో గొప్ప దార్శనిక డాక్యుమెంట్ స్వర్ణాంధ్ర-2047 ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం వేదికగా జరిగింది. పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది. ఆవిష్కరణ సభకు ముందుగా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రితో కలిసి వివిధ రంగాల్లో సాధికారత దిశగా అడుగులు వేస్తున్న మహిళలు,విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ మహిళా రైతును పలకరించారు. వినూత్న విధానాలను అనుసరిస్తూ సంపద సృష్టిలో భాగస్వాములు అవుతున్న వారి స్టాళ్లను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములైన వివిధ రంగాలకు చెందిన వారు తమ మనోగతాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర -2047 ఏవీని ప్రదర్శించారు. అనంతరం స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డాక్యుమెంట్‌పై సంతకాలు చేసి, బృహత్కర కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.



### స్పష్టమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నాం

తాను 1978నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను కానీ, 93శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సభలో అన్నారు. పవన్ కళ్యాణ్‌వంటి మంచి మిత్రుడు ఉండటం సంతోషంగా ఉందన్నారు. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్నా ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసిందన్నారు. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్లకంటే తక్కువగా ఉందని, 2047నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశామని.. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటారని గుర్తుచేశారు. ఆ రోజు తాను అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశానని.. న్యూయార్క్‌వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను అని చెప్పారు.

### ముందుచూపు వల్లే హైదరాబాద్ ముందుంది

ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. "1997లో 14 టాస్క్‌ఫోర్స్‌లు వేశాం. గంటల తరబడి కూర్చున్నాం. దేశంలో తొలిసారి ఓ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశాం. విజన్-2020ను 1999 జనవరి 26న ఆవిష్కరించాం. దాని ఫలితాలను ఈ రోజు చూస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఇదేవిధంగా స్వర్ణాంధ్ర -2047 విజన్ సాకారమవుతుందని, అందుకు మీరందరూ ప్రత్యక్ష సాక్షులు కావాలని కోరుకుంటున్నానని చెప్పారు. విజన్ డాక్యుమెంట్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలంటూ మేము ఒక పిలుపునిస్తే ఏకంగా 17 లక్షల మంది ఆన్‌లైన్లో తమ అభిప్రాయాలు తెలియజేశారని వివరించారు. 4.50 లక్షలమంది పాఠశాల విద్యార్థులు, 38 వేలమంది కళాశాల విద్యార్థులు విజన్‌పై నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలు వెల్లడించారని, పారిశ్రామికవేత్తలు, నీతి ఆయోగ్, ఇంకా పలు సంస్థల సభ్యులతో దీనిపై సమీక్ష చేసి, అందరం కలిసి ఈ విజన్ డాక్యుమెంట్‌ను తయారుచేశామని వివరించారు.

### తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్

ఇలాంటి శుభసందర్భంలో నందమూరి తారకరామారావును ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలుచేసి దేశ ఆర్థికస్థితిని మార్చిన వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వారసత్వం మన దగ్గర ఉందన్నారు.

1995లో మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యానని, ప్రజల జీవితాల్లో వెలుగులు రావాలంటే, జీవన ప్రమాణాలు పెరగాలంటే సంస్కరణలు తప్పవని ఆనాడే భావించానని.. కఠిన నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసుకున్నారు. దేశ భవిష్యత్ కూడా మార్చే శక్తి ఓ పబ్లిక్ పాలసీకి ఉంటుందన్నారు. ఆనాడు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల నేడు అమెరికాతోపాటు అన్ని దేశాల్లో అత్యధిక తలసరి ఆదాయాన్ని తెలుగుబిడ్డలు సంపాదిస్తున్నారని వివరించారు. ఇండియన్స్ ఇప్పటికే గ్లోబల్ లీడర్స్ అయ్యారని, గ్లోబల్ సిటిజన్స్ అయ్యే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వివిధ దేశాల ప్రభుత్వాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ రాజ్యంలో కూడా మనవాళ్లే ముందున్నారన్నారు. 18 ఏళ్ల దొమ్మరాజు గుకేష్ అతి చిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ కావడం తెలుగుజాతి సత్తాకు ప్రతీకన్నారు.

### జీరో పావర్టీకి అత్యంత ప్రాధాన్యం

మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారని.. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయని.. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెల్దీ, హెల్దీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు చెప్పుకొచ్చారు. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్‌టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించామని వివరించారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీ4) విధానం ద్వారా నిరుపేదలను ఆర్థికంగా

- (మిగతా వివరాలు 3లో)





# రాష్ట్రం దిశ దశ మార్చేందుకే..

# స్వర్ణాంధ్ర-2047

(2వ పేజీ తరువాయి)

పైకి తీసుకొచ్చేందుకు కృషిచేయడం జరుగుతుందని వివరించారు. ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త రావాలనేది తన సంకల్పమని చెప్పారు.

2047 నాటికి ఇది తప్పక నెరవేరుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే దిశగా కృషిచేస్తున్నామని, ఇందుకు పాలసీలు తెస్తున్నట్లు వివరించారు. మంచి పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిసారించి, రాష్ట్రంలో నాలెడ్జ్ సొసైటీని తయారు చేసుకోవాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందేలా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని పేర్కొన్నారు.

## నదుల అనుసంధానంతో కరువు తలెత్తదు

తెలుగుదేశం పార్టీ చేసిన కృషివల్ల నీళ్లు సమృద్ధిగా ఉండే పరిస్థితి వచ్చిందని, ఈ ఏడాది భగవంతుడు కరుణించాడని ముఖ్యమంత్రి అన్నారు. ఈ రోజు అన్ని రిజర్వాయర్లలో దాదాపు 750 టీఎంసీ నీళ్లు ఉన్నాయంటే అది తెలుగుదేశం పార్టీ ఆలోచనా విధాన ఫలితమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పట్టిసీమ తరహాలో నదుల అనుసంధానం వల్ల కరువు అనే మాటరాదన్నారు. గోదావరి నుంచి పెన్నా వరకు నీళ్లు తీసుకెళ్లే అంశంపై ఎన్‌డీఏ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని.. బనకచర్ల వరకు తీసుకెళ్లగలిగితే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందే పరిస్థితి వస్తుందన్నారు.

మరోవైపు గోదావరి, వంశధార అనుసంధానంపైనా ఆలోచిస్తున్నామని, ఇదే జరిగితే రాష్ట్రంలో నీటిఎద్దడి అనేది ఉండదని, దక్షిణ భారతంలోనే మనం నెంబర్‌వన్ రాష్ట్రంగా మారే పరిస్థితి వస్తుందని వివరించారు. అందుకే నీటి భద్రతకు విజన్ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీళ్లు ఇవ్వాలని



సంకల్పించామని తెలిపారు.

రైతులను రాజు చేయాలనేది ఎన్‌డీఏ ప్రభుత్వం లక్ష్యమని, పంట ఉత్పత్తులకు విలువను జోడిస్తే రైతుకు మెరుగైన ఆదాయం వస్తుందని తెలిపారు. అగ్రీ టెక్ విధానాలతో రైతులకు న్యాయం చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సంకల్పించామని, అన్ని వాహనాలను ఈవీ వాహనాలుగా తయారు చేయాలని చూస్తున్నట్టు తెలిపారు. కరెంటు ఛార్జీల్లో ఆప్టిమైజేషన్ తీసుకురావాలని చూస్తున్నామని, గతేడాది 5 రూపాయల 19 పైసలుగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ సగటు వ్యయాన్ని ఈ ఏడాదికి నాలుగు రూపాయల 80 పైసలకు తగ్గించామని, ఇంకా తగ్గించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం


వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం, టెక్.. ఇలా దేనికి సంబంధించిన ఉత్పత్తి అయినా ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి అన్నారు. స్వచ్ఛాంధ్ర మన జీవితంలో భాగం కావాలని, స్వచ్ఛమైన రాష్ట్రంతోపాటు స్వచ్ఛమైన ఆలోచనలూ ముఖ్యమన్నారు. ఆలోచనలు కలుషితమైతే వాతావరణం కూడా కలుషితమవుతుందని పేర్కొన్నారు. డేటా భవిష్యత్‌లో గొప్ప సంపద అని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని పనిచేయగలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు. జాబ్ ఫస్ట్ విధానంతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీ, ప్రైవేటు పార్కు పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, డ్రోన్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, టూరిజం పాలసీలను తీసుకొచ్చామని వివరించారు. త్వరలో పర్యాటకానికి కొత్త ఊపు వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కనీసం 20 నుంచి 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నట్టు చెప్పారు.ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్ తయారు చేశామన్నారు. అన్ని నియోజక వర్గాల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175పారిశ్రామిక పార్కులు పెడుతున్నామని తెలిపారు. వీటివల్ల 5లక్షల మందికి ఉపాధివచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీవల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో 10లక్షల కోట్లు పెట్టుబడులు రావాలని,7లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు వివరించారు. అమరావతి నిర్మాణంలో భాగస్వాములవుతూ ప్రభుత్వాన్ని నమ్మి 33వేల ఎకరాలు భూమి రైతులు ఇచ్చిన ఘనత అమరావతి రైతులదని పేర్కొన్నారు. రైతులు గత అయిదేళ్లు బాధపడ్డారని, వారిపై కేసులను విత్‌డ్రా చేయడమే కాకుండా పాలసీలను పునరుద్ధరించి ఆ రైతులను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఎక్కడైనా పరిశ్రమలు వస్తే రైతులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ అమలుకు సమగ్ర రోడ్ మ్యాప్ తయారు చేశామని తెలిపారు.

స్వర్ణాంధ్ర-2047లో భాగస్వాములు అవ్వండి

2047 నాటికి 2.4 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల రాష్ట్ర జాతీయ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల తలసరి ఆదాయం 42 వేల అమెరికన్ డాలర్లకు చేరుకుంటుదన్నారు. ఈ విజన్ ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలని.. ప్రతి ఒక్కరిలో చైతన్యంరావాలని..రాష్ట్రాన్నిదేశంలో నెంబర్ వన్‌గా నిలపడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఇప్పటివరకు అందరం సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడామని, రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ అవుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి మంత్రాలయం వరకు ప్రతి ప్రాంతాన్నీ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండాలని చెప్పారు. తనను నమ్మిన తెలుగు జాతిని పైకి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే తాను పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.









## రాష్ట్రం దిశ దశ మార్చేందుకే..

# స్వర్ణాంధ్ర-2047


















చైతన్యరథం

## ఫలితాల సాధనే లక్ష్యంగా..

# పాఠశాల విద్యలో సంస్కరణలు

- కలసికట్టుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం
- అంతిమంగా ఆంధ్రామోడల్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ లక్ష్యం
- మౌలిక వసతులు హార్డ్ వేర్... ఉపాధ్యాయులు సాఫ్ట్‌వేర్
- ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలుచేయాలని నిర్ణయించామని, ఇప్పుడు అమలు చేయలేకపోతే రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జీఓ 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో లోకేష్ శుక్రవారం ఉండవల్లి నివాసంలో 4 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక గత ఆరునెలలుగా లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్య ఉన్నతాధికారులు ప్రతివారం ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై నిరంతరం చర్చలు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మా వద్ద పరదాలు ఉండవు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రజలకు అందుబాటులో ఉంటారు. సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనకాడం. అపార్ ఐడి నమోదు 70శాతం పూర్తయ్యాక కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతూ వస్తోంది. డ్రాపవుట్స్ కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు సంస్కరణలు అమలుచేయడం అనివార్యం. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. ఫలితాల విషయంలో ప్రైవేటు స్కూళ్లతో ప్రభుత్వ పాఠశాలలు పోటీపడాలి. ఇందులో భాగంగా ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం)ను విజయవంతంగా నిర్వహించాం. ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నదే మా ఉద్దేశం. ఇందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి లోకేష్ సూచించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనల మేరకు బాలల్లో నైతిక విలువలు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందిస్తామని చెప్పారు. విధి నిర్వహణలో మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతామని మంత్రి లోకేష్ తెలిపారు.

### ప్రభుత్వ విద్య బలోపేతానికి సహకరించండి

సంస్కరణల అమలులో భాగంగా ప్రతి స్కూలుకు మౌలిక వసతులు, విద్యా సంబంధిత ఫలితాలపై స్టార్ రేటింగ్ ఇస్తున్నాం. 20మంది కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు 30శాతం ఉన్నాయి. 300 పాఠశాలల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మీ వంతు సహకారం అవసరం. దీనిపై జిల్లా కలెక్టర్లకు కూడా ర్యాంకింగ్ ఇచ్చాం. మౌలిక వసతులు మెరుగ్గా ఉన్నచోట ఫలితాల్లో వెనుకబడి ఉండటం, సరైన వసతులు లేని చోట ఫలితాలు మెరుగ్గా ఉండటం గమనించాం. రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతోపాటు స్పోర్ట్స్, డిజిటల్ లైబ్రరీ, ల్యాబ్స్ వంటి సౌకర్యాలను కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాం. సర్కారు విద్యలో ఎక్కడ లోపాలున్నాయో తెలుసుకొని సరిదిద్దుదాం. నేను యువగళం పాదయాత్ర చేసే సమయంలోనే జీఓ 117తో ఏర్పడిన విపరిణామాలు నా దృష్టికి వచ్చాయి. చిన్నపిల్లలు నాలుగైదు కిలోమీటర్ల నుంచి పాఠశాలలకు రావడం కష్టం. అందుకోసం ఆ జీఓను రద్దుచేసి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాం. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్‌ల భారం తగ్గించాం. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమికమ్ యాప్‌ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తాం. మౌలిక సదుపాయాలు హార్డ్ వేర్ అయితే టీచర్లు సాఫ్ట్‌వేర్ లాంటి వారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ మా లక్ష్యం. ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అశోక్ బాబు, వేపాడ చిరంజీవి పాల్గొన్నారు.

### ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలి

పాఠశాల విద్యశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ...మంత్రి లోకేష్ బాధ్యతలు చేపట్టాక తమతో ఒక్క ప్రభుత్వ స్కూలు మూతపడకూడదు, ఒక్క టీచర్ కూడా తగ్గకూడదని స్పష్టంగా ఆదేశించారని తెలిపారు. ఇది మంత్రి లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనం. ఫలితాల సాధన, హాజరు శాతం పెంపుదలకు ఉపాధ్యాయులు కృషిచేయాలి. గతంలో ప్రతి హెడ్‌మాస్టర్ తమ పరిధిలోని గ్రామంలో బడిఈడుకు వచ్చిన పిల్లల సమాచారంతో సెన్సస్ రిజిస్టర్ నిర్వహించేవారు. మళ్లీ ఆ విధానాన్ని తీసుకువస్తే తల్లిదండ్రులను చైతన్యవంతం చేసి ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి ఆస్కారమేర్పడుతుందన్నారు.

పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ... మంత్రి లోకేష్ ఆదేశాలతో సమస్యలపై గత ఆరునెలలుగా ఉపాధ్యాయ సంఘాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామన్నారు. బదిలీలు, ప్రమోషన్లు ఎలా ఉండాలనే అంశంపై సంఘాల అభిప్రాయం తీసుకున్నాం. వారి సూచనలతో బదిలీల కోసం ప్రత్యేక యాప్ రూపొందించాం. పూర్తి పారదర్శకంగా ఏప్రిల్, మే నెలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తిచేస్తాం. ప్రతిక్లాసుకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నాలుగైదు గ్రామాలకు ఒక మోడల్ స్కూలు ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మెరుగైన ఫలితాల కోసం వందరోజుల పాఠ్యప్రణాళికను పకడ్బందీగా అమలుచేయాలని కోరారు.

స్కావెంజర్స్ జీతాల విషయంలో ఉపాధ్యాయ సంఘాల సూచనను పరిశీలిస్తామని సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.

### పదోన్నతులకు అవకాశం కల్పించండి

సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... 20ఏళ్లు సర్వీసు పూర్తిచేసిన సెకండరీ టీచర్ కేవలం స్కూల్ అసిస్టెంట్, హెచ్ఎం పదోన్నతితోనే ఆగిపోతున్నారు.. లెక్చరర్లు, డివైఇఓ వంటి ప్రమోషన్లు కల్పించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇటీవల నిర్వహించిన డివైఈఓ పోస్టుల భర్తీకి సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఆకస్మిక తనిఖీల్లో ఉపాధ్యాయుల తొలి తప్పిదానికే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారని, ఈ విషయంలో పట్టువిడుపుతో వ్యవహరించాలని కోరారు. 100 రోజుల ప్రణాళికలో ఆదివారాలను మినహాయించాలని విన్నవించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గిపోవడానికి గత ప్రభుత్వం 117 జీఓ తేవడం ప్రధాన కారణమని తెలిపారు. నాలుగైదు గ్రామాలకు కలిపి ఏర్పాటుచేసే మోడల్ స్కూలుకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో తెలుగు మీడియం అమలు చేయాలని, యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్లకు అనుమతి ఇవ్వాలని విన్నవించారు. స్పోర్ట్స్‌ను ప్రోత్సహించేందుకు రూరల్ స్కూళ్లకు పీఈటీలను నియమించాలని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలను సావధానంగా ఆలకించిన మంత్రి లోకేష్ వీటిని కేటగిరైజేషన్ చేసి పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎల్ సాయిశ్రీనివాస్, ఎం రఘునాథరెడ్డి (ఎస్టియు ఏపి), ఎజిఎస్ గణపతిరావు, ఎ.ప్రకాశరావు (ఆప్టా), ఎం.కృష్ణయ్య, ఎఎం గిరిప్రసాద్ (పిఆర్‌టియు), ఎం.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ (యుటిఎఫ్), పివి రమణ, వి.శ్రీనివాసరావు (ఎపిహెచ్ఎంఎ), జి.హృదయరాజు, ఎస్ చిరంజీవి (ఎపిటిఎఫ్ 1938), సిహెచ్ మంజుల, కె.భానుమూర్తి (ఎపిటిఎఫ్), ఎస్ బాలాజీ, జివి సత్యనారాయణ (ఎపియుఎస్), పి.అశోక్ కుమార్, జి.సుధీర్ (వైఎస్ఆర్ టిఎ), తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నేతల వేధింపులకు కుమారుడి ఆత్మహత్య

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- మంత్రి నారా లోకేష్‌కు మృతుడి తల్లి వినతి
- మున్నూరు కాపులకు కులధృవీకరణ పత్రాలు జారీ చేయాలి
- 51వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ హామీ











అమరావతి (చైతన్యరథం): వేధింపులకు గురిచేసి తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైసీపీ నాయకులపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నానికి చెందిన ఎమ్.ఓబులమ్మ.. విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని నివాసంలో 51వ రోజు శుక్రవారం మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఓబులమ్మ తన వినతిని అందించి న్యాయం చేయాలని కోరారు. వైసీపీ నాయకుడు ఈదరపల్లి రామ్మోహన్ వేధింపుల కారణంగా నా కుమారుడు మేకల గౌతమ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. నిందితుడిపై బుక్కపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం.. అయితే కేసు ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కుటుంబ సభ్యులను అంతమొందిస్తానంటూ రామ్మోహన్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు.. ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. విచారించి తమకు న్యాయం చేయడంతో పాటు ప్రాణ రక్షణ కల్పించాలని ఓబులమ్మ కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## రాష్ట్రం నలుమూలల నుంచి..

ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

తెలంగాణ నుంచి శాశ్వతంగా వలస వచ్చిన మున్నూరు కాపులకు బీసీ-డీ కింద కుల ధృవీకరణ పత్రం జారీలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని బాధితులుకోరారు.గత 20ఏళ్లుగా విజయవాడలో నివసిస్తూ ఏపీఎస్సీసీఎల్ కార్పొరేషన్‌లో హమాలీలుగా పనిచేస్తున్నామని, అర్హత ఉన్నప్పటికీ కుల ధృవీకరణ పత్రాలు జారీచేయకపోవడంతో ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాల్లో తమ కుటుంబాలు నష్టపోతున్నాయని మంత్రికి వివరించారు. మున్నూరు కాపులకు బీసీ-డీ కింద కుల ధృవీకరణ పత్రాల జారీకోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో పొందుపర్చినప్పటికీ అధికారులు నిరాకరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

వైసీపీ హయాంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.5 లక్షలు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం గోపాలపురానికి చెందిన ఓర్సు జగదీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కోవిడ్ సోకిన తన తండ్రికి వైద్య ఖర్చుల కోసం ఉన్న భూమిని విక్రయించి ఆయనను బతికించుకున్నామని, ఏ ఆధారం లేని తనను తిరువూరు మండలం చౌటుపల్లికి చెందిన కొంగల ప్రసాద్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించడంతో అప్పు చేసి రూ.5 లక్షలు చెల్లించానని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తన సమస్యను పరిష్కరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

ఆంధ్రా యూనివర్సిటీలో దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన టి.రాము విజ్ఞప్తి చేశారు. గత 15 ఏళ్లుగా ఆంధ్రా యూనివర్సిటీలో దివ్యాంగులకు సంబంధించి 80కి పైగా బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన భర్తీ చేసి దివ్యాంగులను ఆదుకోవాలని కోరారు. వైసీపీ హయాంలో యూనివర్సిటీలో ఉన్న దివ్యాంగుల సెల్, దివ్యాంగుల గ్రంథాలయాన్ని కక్షగట్టి మూసివేశారని, తిరిగి పునరుద్ధరించేలా చొరవ చూపాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో భర్తీ చేయనున్న కంప్యూటర్ ఆపరేటర్లు, కంప్యూటర్ టీచర్ల ఉద్యోగాల్లో గతంలో పనిచేసిన కంప్యూటర్ ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వాలని కంప్యూటర్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జేఏసీ ప్రతినిధులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. 2002 నుంచి 2008 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ఉపాధ్యాయులుగా నియమితులైన 7,247 మందిని 2013లో అప్పటి ప్రభుత్వం జీవో నెం.840 ద్వారా ఉద్యోగాల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నా తమకు న్యాయం జరగలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వయస్సుతో నిమిత్తం లేకుండా తమకు ఏదైనా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు పరిధిలోని జగనన్న కాలనీకి బైపాస్ కనెక్టివిటీ రోడ్డు నిర్మాణంతో పాటు పాటు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కాలనీవాసులు విజ్ఞప్తిచేశారు.కాలనీకి సరైన రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో వైద్యం కూడా అందకఇటీవల ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరాతో పాటు కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి కాలనీలో తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

















చైతన్యరథం

## దార్శనికుడు చంద్రబాబుతోనే

# స్వర్ణాంధ్ర సాకారం

- ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా
- భవిష్యత్తును అంచనా వేయడంలో దూరదృష్టి అద్భుతం
- వికసిత భారతంలో ఆంధ్రప్రదేశ్ విరబూయాలి
- విధ్వంసం నుంచి విజయతీరాలకు పురోగమించాలి
- శాంతిభద్రతలు బలంగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడిదారులు
- పర్యాటకంగా అద్భుత వనరులు.. యువతకు అవకాశాలు
- కులాలు, మతాలు దాటి అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం
- క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకు సమష్టిగా కృషి చేద్దాం
- సంపద, శక్తి, సుస్థిరత, సమగ్రాభివృద్ధి ఇదే మన సంకల్పం
- గత ప్రభుత్వం దుబారాతో ప్రజా ఖజానాను విచ్ఛిన్నం చేసింది
- ప్రజలు అన్నీ గమనించే వారిని 11 స్థానాలకు పరిమితం చేశారు
- స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో పవన్‌కళ్యాణ్



విజయవాడ(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు 1995 సమయంలో విజన్ 2020 అని చెప్పినప్పుడు అపహాస్యం చేసిన వ్యక్తులే ఈరోజు సైబరాబాద్ ప్రాంతంలో స్థలాలు కొనుక్కుని ఆనందంగా ఉన్నారు.. 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తీసుకువచ్చిందే ఈ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్.. ఆయన నాయకత్వంలోనే సర్ణాంధ్ర సాకారం సాధ్యమని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఉద్ఘాటించారు. శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఐశ్వర్య, ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్ సాకారమే లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్' ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్‌ను ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "ట్విన్ టవర్స్ వంటి అద్భుతమైన కట్టడాలను నిర్మించడం చాలా కష్టం. వాటిని కూల్చివేసేందుకు తీవ్ర వాదులకు నిమిషాలే పట్టింది. ఏ వ్యవస్థ అయినా, నిర్మాణాన్ని అయినా నిర్మించడం చాలా కష్టం. కూల్చేయడం తేలిక. గత ప్రభుత్వం కూల్చివేతలతో తన పాలనను మొదలుపెట్టి పూర్తిగా కూలిపోయింది. ప్రజలు చాలా బలవంతులు. అన్నీ నిశితంగా గమనిస్తుంటారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని వారు కళ్లారా చూశారు కాబట్టే 151 సీట్ల నుంచి 11 సీట్లకు వైసీపీని పరిమితం చేశారని వ్యాఖ్యానించారు.

### గత ప్రభుత్వం విధ్వంసం నుంచి తేరుకుని పుంజుకోవాలి

'రాష్ట్రంలోని కొన్ని గిరిజన గ్రామాల్లో సకాలంలో వైద్య సదుపాయం అందక డోలీల్లో రోగులను, బాలింతలను తీసుకొచ్చే పరిస్థితి ఉండటం బాధాకరం. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో ఇలాంటి గ్రామాలు 2854 ఉన్నాయని అధికారులు చెప్పారు..అక్కడ రోడ్ల సదుపాయం, వైద్య సౌకర్యాల మెరుగుదలకు సుమారుగా రూ.3 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇంతటి కీలకమైన సమస్యను తీర్చడానికి ప్రభుత్వ ఖజానాలో తగినన్ని నిధులు లేవు. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు, జగనన్న సర్వే రాళ్లు పాతేందుకు రూ.1200 కోట్లు దుబారా చేసింది. గత ప్రభుత్వం ఇష్టానుసారం ఖర్చు చేసిన నిధులే కనుక ఈరోజు మన దగ్గర ఉంటే కనీసం 1400 గిరిజన గ్రామాలకు రోడ్ల సదుపాయం, వైద్య సదుపాయాలకు వీలుండేదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో గిరిజన గ్రామాలకు మూడు దశల్లో రహదారుల సౌకర్యం కల్పించేందుకు కృషిచేస్తానని చెప్పడం ఆనందం కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుంచి తిరిగి పుంజుకోవడానికి మనమంతా సమష్టిగా ముందుకు వెళ్లాలి.. గత ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయి అధికారులు వీడాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏది అవసరమో గుర్తించి..రాష్ట్రానికి ఏది సముచితమో అర్థం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### అధికారులు వారి బలం వారే తెలుసుకోవాలి

నిన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ 'హనుమంతుని శక్తి ఆయనకు తెలియదు. సీతమ్మ వారిని తీసుకురావడానికి వెళ్లేప్పుడు సముద్రం దాటడానికి ముందుకు వెళ్లమంటే నాకు శక్తి లేదు అనగానే జాంబవంతుడు ఆయన బలాన్ని ఆయనకు తెలియజేస్తాడు. అప్పుడు ఆయన సముద్రాన్ని లంఘించగలిగాడు. అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు మీ శక్తిని మీరు తెలుసుకోవాలి' అని చెప్పారు. వ్యవస్థలను గాడిలో పెట్టే కీలకమైన శక్తి ప్రభుత్వ కార్యనిర్వాహక యంత్రాంగం దగ్గర ఉంది. దానిని తెలుసుకుని పనిచేస్తే మనందరం కలలుగనే కొత్త ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా సాధ్యమవుతుంది. మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే దేనికీ భయపడాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఒత్తిళ్లకు, భయాలకు అతీతంగా పనిచేయండి. మీకు కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ఉంటుంది. మీరు చేసే పని ప్రజలకు మేలు చేసేది అయితే దానిని ప్రోత్సహించే బాధ్యత మేము తీసుకుంటాం. అధికారుల చేత బలంగా పనిచేయించాలి అంటే ప్రజలు భాగస్వామ్యులు కావాలి.

### ముందు చూపుతో భవిష్యత్తును అంచనా వేయాలి

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు 1994 సమయంలో విజన్ 2020 అని చెప్పినప్పుడు అపహాస్యం చేసిన వ్యక్తులే ఈరోజు సైబరాబాద్ ప్రాంతంలో స్థలాలు కొనుక్కుని ఆనందంగా ఉన్నారు. 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తీసుకువచ్చిందే ఈ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్. ఏ రంగం ఎలా ముందుకు వెళ్లాలి? ఏ రంగానికి భవిష్యత్తులో ప్రాధాన్యం ఉంటుంది? ఆ రంగాల్లో మనం ఎలా ప్రగతి సాధించాలి అన్న పూర్తి విజన్ మనకున్నప్పుడే భవిష్యత్తు అందంగా మారుతుంది. అలాంటి గొప్ప భవిష్యత్తును ముందుగానే ఊహించగల దార్శనికులు చంద్రబాబు. రాబోయే కాలంలో యువతకు ఉద్యోగాలు ఉండాలి. 2047 నాటికి సాంకేతికతతో కూడిన వ్యవసాయం వస్తుంది. స్కిల్ డెవలప్‌మెంట్ పెరగాలి. నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ అందాలి అనే గొప్ప లక్ష్యాలతో ప్రతిఒక్కరి అభిప్రాయాలు తీసుకుని ఈ డాక్యుమెంట్ రూపొందించారు. ఇది సాకారం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు విజన్ చాలా గొప్పగా ఉంటుంది. దానికోసం ఐకమత్యంగా మన మంతా కష్టపడితే భావితరాలకు గొప్ప భవిష్యత్తును అందించవచ్చు.

### రూల్ ఆఫ్ లా బలంగా ఉండాలి

చాలామంది పెట్టుబడుదారులు ఇతర దేశాలకు వెళ్లడానికి ప్రధాన కారణం అక్కడ రూల్ ఆఫ్ లా చాలా బలంగా ఉండటం. రూల్ ఆఫ్ లా అనేది బలంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలను కునే ప్రతిఒక్కరికీ కూడా రూల్ ఆఫ్ లా సమానంగా ఉండాలి. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలు బలంగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి పెట్టుబడుదారులు తరలివస్తారు. అప్పుడు రాష్ట్రం కూడా అభివృ ద్ధి బాట పడుతుంది. ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములే. స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతిఒక్కరి సమగ్ర బాధ్యత. "ప్రతి ఒక్కరి జీవితంలో సంపద రావాలి. శక్తి రావాలి. సుస్థిరత రావాలి. సమగ్రాభివృద్ధి చెందాలి" ఇదే మన సంకల్పం. ఇది మహా సంకల్పంగా మారాలి.

### రాష్ట్రంలో పర్యాటకంగా అద్భుత వనరులు

గోవా గొప్ప పర్యాటక ప్రాంతం. ఆ రాష్ట్రానికి సగం ఆదాయం పర్యాటకం మీదనే వస్తోంది. మన రాష్ట్రానికి కూడా విశాలమైన తీరప్రాంతం ఉంది. గోవా కంటే అద్భుతాలు చేయగలిగే వనరులు మన దగ్గర ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఒక మాఫియా తరహా వ్యక్తులు రాష్ట్ర పర్యాటకాన్ని పూర్తిగా దిగజార్చారు. రాష్ట్రానికి వచ్చే విదేశీ పర్యాటకులను భయపె ట్టారు. వారికి రక్షణ కల్పించడం మన ప్రధాన బాధ్యత. మన రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. సందర్శనకు వచ్చే వారిని సొంత మనుషుల్లా చూసుకుని వారికి తగిన ఆతిథ్యం ఇస్తే వాళ్లు మరోసారి మన రాష్ట్రానికి వస్తారు. అలాంటి గొప్ప సంస్కృతి మళ్లీ రావాలి. రాష్ట్రం పర్యాటకంగా కళకళలాడాలి. టూరిజం వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. దానివల్ల రాష్ట్రం పురోగమిస్తుంది. ప్రజ లకు కూడా ఏదైనా విషయంలో నిరసన తెలిపే హక్కు ఉంటుంది. అయితే అది ప్రజాస్వామ్యయుతంగా ఉండాలి. మీరు ఆవేశంలో ఒక బస్సు తగలపెడితే దాని నష్టం పన్ను రూపంలో మీ మీదనే పడుతుంది. అందుకే మీరు ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించేలా బాధ్యతాయుతంగా ఉండాలి.

### ముఖ్యమంత్రి, నేనూ పరస్పరం గౌరవించుకుంటాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు ఎంతో గౌరవం ఇస్తారు. ఏ విషయంలో కూడా సంప్రదింపులు లేకుండా ముందుకు వెళ్లరు. నేను కూడా ఆయన నాయకత్వ తీరును, ఓపికను దగ్గర నుంచి గమనిస్తూ ప్రతి అంశాన్ని ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాలని భావిస్తాను. 2014లో సైతం విభజిత ఆంధ్రప్రదేశ్ బలంగా ముందుకు వెళ్లాలంటే చంద్రబాబు లాంటి గొప్ప నాయకుడు అవసరం అనే ఆనాడు ఏమీ ఆశించకుండా మద్దతు ఇచ్చాం. ఇప్పుడు ఆయన నాయకత్వంలో పని చేయడం కూడా గొప్ప అదృష్టంగానే భావిస్తున్నాం. ప్రజలు తమను నమ్మి ఇచ్చిన మెజారిటీని, వారి ఆశలను నెరవేర్చేలా ఇరువురం ఎల్లప్పుడూ పనిచేస్తాం. నేను ఆయనను ముందు వెళ్లమని చెప్పినా సరే ఆయన మాత్రం కలిసి నడుద్దామని చెబుతారు. ఇది ప్రతిఒక్కరూ అర్థం చేసుకుని విభేదాలు పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

### కులాలు, మతాలు దాటి అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం

21వ శతాబ్దంలో కూడా నా కులం, నా వర్గం, నా మతం అంటే కష్టం. విభేదాలు, సమస్యలు ఉంటే పరిష్కరించు కుందాం. సమస్యలు అందరికీ ఉంటాయి. వాటిని శాంతియుత పంథాలో పరిష్కరించుకుందాం. ప్రతి సమస్యకు పరిష్కా రం అనేది ఉంటుంది. ఈ సమయంలో కూడా కులాలు, మతాలు అని కూర్చుంటే అభివృద్ధి ముందుకు వెళ్లదు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి అందరి ఆలోచన కావాలి. ఎంతో గొప్ప నాయకత్వ లక్షణాలు ఒక భావ జాలాన్ని బలంగా తీసుకువెళ్లగల సత్తా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మా సంపూర్ణ సహకారం ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగన్న వికసిత్ భారత్ 2047లో ఏపీ అగ్రగామి కావాలి. వికసించిన భారతంలో రాష్ట్రం చిరునవ్వులు విరబూయాలి. భారత్‌ను చూసి ప్రపంచ దేశాలు భయపడాలన్నా, అభివృద్ధిలో చైనా లాంటి దేశాన్ని అధిగమించాలన్నా సరే దేశ అభి వృద్ధితో పాటుగా స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధించడం చాలా కీలకం అనేది అర్థం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, 13 ఉమ్మడి జిల్లాల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నేడు విజయవాడలో

# ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు



- సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య రాక
- కార్యక్రమంలో పాల్గొననున్న సినీ, రాజకీయ ప్రముఖులు
- అన్నగారి అంతరంగం 'తారకరామం' పుస్తకావిష్కరణ

అమరావతి(చైతన్యరథం): మహానటుడు, ప్రజానాయకుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను శనివారం విజయవాడలో అంగరంగ వైభవంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, ఎన్టీఆర్ కుమారులు మోహనకృష్ణ, రామకృష్ణ, జయశంకర్‌కృష్ణతో పాటు తెలుగు సిని మా రంగంలోని నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పాల్గొంటారని వెల్లడించారు. 1949 లో మీర్జాపురం రాజావారు ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించిన 'మనదేశం' చిత్రం లో నందమూరి తారక రామారావు నటుడిగా పరిచయం అయ్యారని, ఆయన తొలి సినిమా విడుదలై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సినీ వజ్రోత్సవ వేడుకలను విజయవాడలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మనదేశం చిత్ర నిర్మాత కృష్ణవేణి కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. ఎన్టీఆర్ సినిమా రంగంలో ప్రవేశించిన తర్వాత ఆయన స్వయంగా పత్రికలలో రాసిన వ్యాసాలు, సినిమా జర్నలిస్టు లకు ఇచ్చిన ఇంటర్వ్యూలతో 'తారకరామం' అనే అన్నగారి అంతరంగం పుస్తకాన్ని ఈ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. 'తారకరామం' గ్రంథం సీనియర్ జర్న లిస్ట్, రచయిత భగీరథ సంపాదకత్వంతో అపూర్వంగా రూపొందిందని ఇది అన్నగారి అంతరంగాన్ని సంపూర్ణంగా ఆవిష్కరిస్తుందనటంలో ఏ మాత్రం సందేహం లేదని తెలిపారు.







కూటమి తరపున రాజ్యసభ సభ్యులుగా బీద మస్తాన్ రావు, సానా సతీష్, ఆర్ కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంలో రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ.

## నీచ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం

# "జగనాసురుడి" అరాచక పాలన

ప్రజల ప్రశాంతతను అమానుషంగా హరించేశాడు సామాన్యులను, ప్రతిపక్షాలను, సొంత పార్టీలోని అసమ్మతి గొంతులను నిర్దాక్షిణ్యంగా అణిచేశాడు. అరాచక విధానాలతో విధ్వంసకర పరిపాలన సాగించిన "జగనాసురుడు" ఇప్పుడు నీతి, నిజాయితీ, ధర్మానికి ప్రతీకగా నిలిచిన "చంద్రన్న పాలన"ను చూసి అసహనంతో రగిలిపోతున్నాడు.

రాక్షసుడు ప్రభుత్వంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్రానికే నష్టమని జగన్‌రెడ్డి తనకు తానే రుజువు చేసుకుంటున్నాడు. తవ్వేకొద్దీ బయటపడుతున్న తన దోపిడీ ఉదంతాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అలవాటైన అసత్య ఆరోపణలు చేస్తూ గురివింద సామెతలు వల్లిస్తున్నాడు. ప్రజలను మభ్యపెట్టి తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడంలో నిమగ్నమయ్యాడు. కూటమి ప్రభుత్వంపై తన కుయుక్తులతో కుట్రలు, కుతంత్రాలు రచించడం ద్వారా తన స్వార్థ రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాడు. "రూల్ అఫ్ లా"ను తుంగలో తొక్కి, ఐదేళ్లు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన నియంత, తుగ్లక్, నీరో చక్రవర్తిగా పేరుగాంచిన జగన్ రెడ్డి, రాష్ట్రాభివృద్ధి గురించి ఏ రోజూ పట్టించుకోలేదు. కానీ, గంజాయి, డ్రగ్స్, మద్యం మాఫియాలను ప్రోత్సహిస్తూ, యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చాడు. వారిలో నేర ప్రవృత్తిని పెంచడంలో ముందుండి నడిపించాడు. పిచ్చి పిచ్చి బ్రాండ్లు తాగి, ఆ మత్తులో కన్నూ మిన్నూ కానకుండా ఆడపిల్లలపై మృగాళ్లు అత్యాచారాలకు పాల్పడితే జగన్ రెడ్డి కళ్ళు, చెవులు మూసుకుని ఆడపిల్లల ఆర్తనాదాలు వింటూ రాక్షసానందం పొందాడు.

జగన్‌రెడ్డి పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం వల్ల రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమై అరాచకాంధ్రప్రదేశ్‌గా మారిందని ప్రజలు అర్థం చేసుకున్నారు. సమయం చూసి చర్యకు దిగారు. ఓటు హక్కు పవరేంటో చూపించారు. జగన్‌రెడ్డి పార్టీకి 11 సీట్లు ఇచ్చి రాక్షసపాలన నుంచి విముక్తులయ్యారు.

### జగన్‌రెడ్డి పాలనలో మహిళల భద్రత గాల్లో దీపమే

సైకోరెడ్డి పాలనలో మహిళలపై మొత్తం జరిగిన నేరాలసంఖ్య- 2,04,414

| సంవత్సరం | మహిళలపై నేరాలు | అత్యాచారాలు | మహిళల మిస్సింగ్ | చిన్నారుల మిస్సింగ్ |
|---|---|---|---|---|
| 2019 | 17,746 | 1104 | 4679 | 1928 |
| 2020 | 17,089 | 1105 | 5484 | 2092 |
| 2021 | 17,752 | 1204 | 6732 | 2984 |
| 2022 | 25,503 | 621 | 7315 | 3115 |
| 2023 | | | 6574 | 3121 |

### నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలతో జగన్ దుష్ట పాలన

సైబర్ నేరాలు - 5,660
గృహ హింస - 15,065
సామూహిక అత్యాచారాలు - 60
మహిళల ఆత్మగౌరవానికిభంగం కలిగించేలా జరిగినఘటనలు- 6,604
267 మంది అమరావతి రైతులపై 2,528 కేసులు.
వాలంటీర్ల వేధింపుల ఘటనలు - 4,320, అధికారికంగా నమోదుకానివి 36 వేల ఘటనలు

ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి 12 గంటలకు ఒక కిడ్నాప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులు, ప్రతి మూడు గంటలకు ఒక హత్య, వారానికి సగటున నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారం, రోజుకు 9 మంది బాలికలు, 24 మంది మహిళలు అదృశ్యమయ్యారు.

ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నిరంకుశత్వంలో ఉన్నామా అనే అనుమానం కలిగేలా కక్ష సాధింపులు, పగ, ప్రతీకారాలే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన చేశాడు. రజాకార్లు కూడా ఇంతటి నిర్బంధాలను కొనసాగించలేదు. ఫాసిస్టులను, నాజీలను గుర్తుకు తెచ్చిన చరిత్ర హీనుడు జగన్‌రెడ్డి.

### జగన్ పాలనలో దిగజారిన పోలీసు వ్యవస్థ

విశాఖ జిల్లాలోని వైసీపీకి చెందిన ఎంపీ భార్య, కొడుకు, ఆడిటర్‌లను కిడ్నాప్ చేశారు. రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఈ సంఘటన 48 గంటల వరకు పోలీసులకు తెలియలేదు.

ఈ కిడ్నాప్ గురించి అప్పటి డీజీపీ ఇచ్చిన వివరణను చూసి ప్రజలు నవ్వుకున్నారు.

రక్షక భటులే భక్షకులై సొంత పార్టీ పార్లమెంట్ సభ్యులను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టారు.

రాజధాని ప్రాంతంలో పర్యటనకు వెళ్లిన ప్రతిపక్ష నేతపై వైసీపీ కిరాయి మూకలు రాళ్లు, చెప్పులతో దాడిచేస్తే ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని సాక్షాత్తు ఆనాటి డీజీపీ సెలవివ్వడం సిగ్గుచేటు.

ఇలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేయడం పోలీసు వ్యవస్థకే మాయని మచ్చ. జగన్‌రెడ్డి పైశాచిక విధానాలు గుడ్డిగా అమలుచేయడం ద్వారా ఆ తుగ్లక్ పాలనలో పోలీసు వ్యవస్థ చరిత్రహీనంగా మిగిలిపోయింది.

ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో జగన్ పాలనలో 96.2% నమోదయ్యింది. ఇది జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు కాదా?

నిషేధమని నమ్మించి.. నిలువునా మింగేశాడు

"నేనున్నా- నేను విన్నా" అంటూ పెయిడ్ కార్యకర్తలతో ఒక ఊత పదం జనాల్లోకి వదిలి, "సంపూర్ణ మద్యపాన నిషేధం" అనే బూటకపు వాగ్దానంతో గద్దెనెక్కిన జగన్ బడుగు జీవుల బలహీనతను ఆసరా చేసు కున్నాడు. వారి రక్తాన్ని జలగలా పీల్చేశాడు. పిచ్చి పిచ్చి బ్రాండ్లతో మద్యం మాఫియా నడిపి, సిగ్గులేకుండా తాను చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అన్నట్లు తన దుష్ట రాజకీయ స్వభావాన్ని చాటుకున్నాడు.

- స్వరూప, ఎనలిస్టు

## సమూల ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం

- రాష్ట్రంలో ఆరు నెలల్లో 7.78 శాతం తగ్గిన హత్యలు, 8.47 శాతం తగ్గిన దాడులు.
- మహిళలపై 10.76 శాతం తగ్గిన నేరాలు
- 4,988 మంది మిస్సింగ్ కేసులును ఛేధించారు
- 1,350 మంది యువతులను కాపాడారు.
- విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం కోసం రాష్ట్రంలో సైబర్ అవేర్‌నెస్ డ్రైవ్
- ఈగల్‌తో పర్యవేక్షణ. డ్రోన్లు, శాటిలైట్ దృశ్యాల ద్వారా గంజాయి సాగు గుర్తింపు
- ఇప్పటివరకు 14,787 కిలోల గంజాయి సీజ్
- 627 మంది రాష్ట్ర-అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్ట్
- ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 7.96 శాతం తగ్గాయి.
- 'ఇన్ విజిబుల్ పోలీస్ - విజిబుల్ పోలీసింగ్'
- రహదారుల భద్రత - ప్రాణం విలువ తెలిసేలా వినూత్నంగా ప్రచారం వల్ల ప్రమాదాలు 4.5 శాతం తగ్గాయి.

టీడీపీ కూటమి ప్రభుత్వం అత్యాచార బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించి, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గడిచిన ఆరు నెలల్లో రాష్ట్రంలో నేరాలు తగ్గి, పోలీసింగ్‌పై ప్రజల నమ్మకం పెరిగింది. ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు. ఈ ప్రశాంతత జగన్ రెడ్డికి సహజంగానే నచ్చదు... అందుకే ఈ కొత్త అరాచక నాటకం.

# అల్లు అర్జున్ అరెస్టు

- చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- అక్కడ నుండి చంచల్‌గూడ జైలుకు
- బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ఊరట
- ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి
- మధ్యంతర బెయిల్ మంజూరు
- పత్రాల రాక జాప్యంతో జైలులోనే అర్జున్

హైదరాబాద్, (చైతన్యరథం): సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ శుక్రవారం అరెస్టయ్యారు. ఈ విషయాన్ని తెలంగాణ డీజీపీ సీపీ ఆనంద్ ధృవీకరించారు. అర్జున్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష యాదవ్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని ముందుగా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ అక్కడ నుండి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలావుండగా తెలంగాణ హైకోర్టులో ఆయనకు ఊరట లభించింది.ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ తరుఫున దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పత్రాల రాక ఆలస్యం కావడయతో అర్జున్ జైలులోనే ఉన్నారు. ఇదిలావుండగా అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు, మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని, సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయిన నేపథ్యంలో బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు."అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. అలాగే సంధ్య థియేటర్‌కు వెళ్ళారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు" అని అల్లు అర్జున్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు.

మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రతా సిబ్బంది తోయడం వల్లే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. ఫిర్యాదుదారుడి భార్య మరణించిందని, కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి వెసులుబాటు ఇవ్వొద్దని పీపీ తన వాదనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ "ఎఫ్‌ఐఆర్‌ను పూర్తిగా రద్దు చేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, ఆ మేరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతున్నాం. 'రయీస్' ప్రమోషన్లలో భాగంగా షారుఖ్‌ఖాన్ తన టీ- షర్టులను అభిమానుల వైపు విసిరిన ఘటనలో తొక్కిసలాట జరిగి ఒకరు మృతి



చెందారు. ఆ ఘటనలో గుజరాత్ హైకోర్టు, సుప్రీంకోర్టు ఆయనకు ఊరటనిచ్చాయి. ఆ జడ్జిమెంటును పరిగణనలోకి తీసుకుని, నా క్లయింటుకు కూడా ఊరటనివ్వండి. కింది కోర్టు రిమాండ్ విధించినా క్వాష్ పిటిషన్‌ను దృష్టిలో ఉంచుకొని రిమాండ్ రిజెక్ట్ చేయొచ్చు. భాజపా నేత బండి సంజయ్ అరెస్టు, రిమాండ్ కేసులో ఇదే హైకోర్టు రిమాండ్ రిజెక్ట్ చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేయాలని గతంలో ఆదేశించింది" అని నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్‌కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను దేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. క్వాష్ పిటిషన్లో మధ్యంతర బెయిల్ ఇవ్వడంపై పీపీ అభ్యంతరం తెలపగా హైకోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే అరెస్టయిన సంధ్య థియేటర్ యాజమానులు ఏ1, ఏ2కి కూడా ఇదే ఉత్తర్వులు వర్తిస్తాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఒక్కొక్కరు రూ.50వేల చొప్పున జైలు సూపరింటెండెంటుకు పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యేకమైన కేసుల్లో పై న్యాయస్థానాలు కలుగజేసుకుని మధ్యంతర బెయిల్ ఇచ్చే అవకాశం ఉంటుంది. అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టులో వెయ్యకుండా కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణకు కోర్టు అంగీకరించకపోవడంతో బెయిల్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవాలని లాయర్ కోరడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు చెప్పింది. దీంతో జైలు నుంచి అల్లు అర్జున్ విడుదల ఖాయమయింది. ఇదిలావుండగా అల్లు అర్జున్ అరెస్టు సమాచారంతో చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ, నాగబాబు తదితరులు హుటాహుటీన అర్జున్ ఇంటికి చేరుకున్నారు. అంతకు ముందు సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినట్లు తెలంగాణ డీజీపీ సీపీ ఆనంద్ వెల్లడించారు. ఆ మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అర్జున్ ఇంటికి వెళ్లారు. అర్జున్‌ను తాము ఏ విధంగానూ ఇబ్బంది పెట్టలేదని డీసీపీ చెప్పారు, అర్జున్‌కు బట్టలు మార్చుకుని సిద్ధంకావడానికి సమయ కూడా ఇచ్చామని చెప్పారు. అర్జున్ సిద్ధమై తనకు తానుగా వచ్చి పోలీసు వాహనం ఎక్కి కూర్చున్నారని చెప్పారు. చంచల్‌గూడ జైలుకు చేరిన అర్జున్ అక్కడి అధికారులు బెయిల్ పత్రాలు కోసం వేచి చూస్తున్న ఆయనను రిసెప్షన్‌లోనే కూర్చునే సౌకర్యం కల్పించారు. పత్రాల రాక ఆలస్యం నేపథ్యంలో ఆయన విడుదలలో కూడా జాప్యం జరిగే పరిస్థితి ఏర్పడింది.

## స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో..

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- రాష్ట్రంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా ప్రదర్శనలు
- కళాకారుల ప్రదర్శనలతో పులకించిన విజయవాడ
- చిన్నారుల నృత్యాలతో తన్మయం చెందిన వీక్షకులు
- కడుపుబ్బ నవ్వించిన స్కిట్స్, మిమిక్రీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి.

గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్‌ల బృందం రూపొందించి ఆలపించన విజన్- 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్‌తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం కూడా వీక్షకులను అలరించింది. మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీ ప్రదర్శనకు ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఏసు ప్రసాద్ బృందం చేసిన గరగలు జానపద కళా రూపం ఆకట్టుకుంది. రాజీవ్ బృందం దప్పులతో చేసిన కళా ప్రదర్శన విశేష మన్ననలు పొందింది. అటుపై స్వచ్ఛాంధ్ర థీమ్‌తో 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది.

హరిబాబు బృందం ప్రదర్శించిన హస్యవల్లరి కార్యక్రమం నవ్వులు పూయించింది. శ్రీదేవీ బృందం ప్రదర్శించిన బుర్రకథ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే సత్యరాజు బృందం ప్రదర్శించిన తప్పుటగుళ్లు కళారూపం మన ప్రాచీన సాంప్రదాయాన్ని గుర్తు చేసింది.

హంసధ్వని కూచిపూడి నృత్యాలయ, ఎనికేపాడుకు చెందిన విజ్ఞాన విహార హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక నృత్యాలు వీక్షకులను తన్మయత్వానికి గురిచేశాయి. దాదాపు రెండు గంటలు సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కళాకారులు, చిన్నారులు ప్రదర్శనలు కార్యక్రమానికి హైలెట్‌గా నిలిచాయి.



చైతన్యరథం

# మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి భూకబ్జా

- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు
- నీరు నిలిచి పంట నష్టం జరిగిందని ఆవేదన
- అర్జీలు స్వీకరించిన విద్యుత్ మంత్రి గొట్టిపాటి





మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ మూకల భూకబ్జాలు, ఆరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన భూమి ఆక్రమించాడని శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన వి.పూర్ణచంద్రరావు ఫిర్యాదు చేశాడు. భూమి ఆక్రమిం చడం వల్ల మిగిలిన వ్యవసాయ భూమిలో వర్షపు నీరు బయటకు వెళ్లే దారి లేక పంట నష్టం జరిగిందని వాపోయాడు. విచారించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి వినతులను స్వీకరించారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఓ మహిళ తన కుమార్తె స్కూలుకు వెళ్లి రావడానికి దూరమవుతుందని మంత్రి దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించి ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో సైకిల్ కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

– మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తన గ్రామ పర్యటనలో తన ఇంటిపై తెలుగుదేశం జెండా కట్టినందుకు ఆయన అనుచరులు తనపై రౌడీషీటర్ కేసు ఓపెన్ చేయించి గత ఐదేళ్లుగా తనను వేధింపులకు గురిచేశారని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర గంగాధర ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై ఉన్న రౌడీషీట్‌ను ఎత్తివేయాలని వినతిపత్రం ఇచ్చారు.

– తన తండ్రి నుంచి వచ్చిన భూమిని ఎ.హరిప్రసాద్, ఎ.నవీన్, ఎ.సతీష్, బి.కిరణ్, ఎ.అనిత, ఎం.ప్రసన్న అనే వ్యక్తు లు దౌర్జన్యంగా బదిరించి ఇంటిని కూలగొట్టి ఆక్రమించారు.. పోలీసులకు ఫిర్యాదు చేసిన కూడా ప్రయోజనం లేకుండా పోయింది.. తన భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఆర్.సి.పురం మండలం చిత్తట్టూరు గ్రామానికి చెందిన పి.భూపతి ఫిర్యాదు చేశారు.

– గర్నేటి సాంబశివరావు అనే వ్యక్తి తన వద్ద రూ.3 లక్షలు తీసుకుని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని అతని వద్ద నుంచి తనకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం నెక్కల్లు గ్రామానికి చెందిన యర్రమాసు సీతారత్నం వినతిపత్రం అందజేశాడు.

– చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం అల్లాగుంట గ్రామస్తులు సమస్యను వివరిస్తూ గ్రామంలోని 8 సెంట్ల పోరంబోకు భూమిని వి.దానియేలు, వి.రవీంద్రకుమార్ అనే వ్యక్తులు ఆక్రమించారు. వారి నుంచి ఆ భూమిని విడిపించి పేదలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

– తనకు ఉన్న ఎకరా భూమిని కాకర గొంతెమ్మ అనే మహిళ బొల్లం శారదగా పేరు మార్చుకుని రెవెన్యూ అధికారులతోకుమ్మక్కై ఆక్రమించారని అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం దొర్లపూడి గ్రామానికి చెందిన బొల్లం వరహా లమ్మ ఫిర్యాదు చేసింది.

– తమ గ్రామానికి 2017-18లో మంజూరైన సీసీ రోడ్డును వైసీపీ ప్రభుత్వంలో వేయకుండా ఆపివేశారు..గత ప్రభుత్వంలో నిలిచిపోయిన రోడ్లను తిరిగి పూర్తిచేయాలని నెల్లూరు జిల్లా ఉదయగిరి వరికుంటపాడు గ్రామానికి చెందిన కాకొల్లు రమణయ్య వినతిపత్రం అందజేశారు.

– వైసీపీ నాయకుల అండతో మైనం లలిత కుమారి, మైనం ప్రవీణ్, మైనం సుమబిందు తన తండ్రి సంతకాన్ని ఫోర్జరీ చేసి అక్రమంగా భూమిని కబ్జా చేశారని పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన ఎం.రంగారావు ఫిర్యాదు చేశారు. వారిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

– ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామానికి చెందిన ఎం.తిరుమలయ్య యాదవ్ సమస్యను వివరిస్తూ తనకు ఉన్న 50 సెంట్ల భూమిని తహసీల్దార్ సహకారంతో అదే గ్రామానికి చెందిన నరాల కాశిరెడ్డి, చేతుల వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు అక్రమంగా ఆన్‌లైన్‌లో వారి పేర్ల మీద ఎక్కించుకుని భూమిని కబ్జా చేశారు.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

---



మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో

## టమోటా కొనుగోళ్లు

- కిలో రూ.8లకు సేకరించి రాష్ట్రవ్యాప్తంగా విక్రయించాలి
- రైతులకు, వినియోగదారులకు మేలు చేకూర్చేలా చర్యలు
- అధికారులకు వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

విజయవాడ(చైతన్యరథం): కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్ యార్డులో టమోటా కిలో రూపాయికి ధర పడిపోయిందన్న కథనాలపై వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు స్పందించారు. లాభ నష్టాలు లేకుండా కిలో టమోటా రూ.8 లకు కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్లలో అదే ధరకు విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి టమోటా దిగుమతి, తక్కువ ధరకు వర్షాధార నాసిరకం టమోటా మార్కెట్లో అందుబాటులో ఉండడంతో సాధారణ టమోటా ధరపై ప్రభావం పడిందని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో అటు రైతులకు, ఇటు వినియోగదారులకు మేలు జరిగే విధంగా మార్కెటింగ్ శాఖ టమోటా కొనుగోళ్లు, విక్రయాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

- ఆయన స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- ఆర్థిక ఇబ్బందులున్నా రూ.861 కోట్లతో రోడ్ల మరమ్మతులు
- సంక్రాంతి నాటికి అందుబాటులోకి గుంతల రహిత రోడ్లు
- త్వరలో రూ.75 వేల కోట్లతో జాతీయ రహదారులకు టెండర్లు
- 1300కి.మీ మేర పీపీపీ విధానంలో రోడ్లను అభివృద్ధి చేస్తాం
- గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నేడు రూ.15 వేల కోట్ల భారం
- రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం): చంద్రబాబు అంటే అభివృద్ధికి అంబాసిడర్.. ఆయన స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల వద్దకే పాలన అందించే దిశలో మా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం బెస్తవారిపేట మండలం కొత్తపల్లి గ్రామం వద్ద కోనపల్లి రోడ్డు మరమ్మతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రోడ్ల మరమ్మతులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులను తనిఖీ చేసేందుకు వరుసగా జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య, బాపట్ల, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రోడ్ల మరమ్మతులను పరిశీలించారు. సంక్రాంతికి ఇంకా నెల మాత్రమే సమ యం ఉన్న నేపథ్యంలో మరమ్మతులను మరింత ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులను అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్రానికి రహదారులు కీలకమని భావించి రూ.861 కోట్ల నిధులతో దాదాపు 25వేల కి.మీ రహదారుల పనులను మూడు విడతలుగా ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ప్రకాశం జిల్లాలో దాదాపు రూ.21కోట్లతో 1313కి.మీ రహదారుల మరమ్మతులు చేయిస్తున్నట్లు వివరించారు. జనవరి 15నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అయితే కొన్నిచోట్ల వర్షం వల్ల మరమ్మతులు కొంతమేర ఆలస్యం అయినప్పటికీ జనవరి నెలాఖరుకు గుంతల రహిత రహదారుల లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు.

### గత ఐదేళ్లలో ఆర్అండ్‌బీని నిర్వీర్యం చేశారు

గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కనీస మౌలిక సదుపాయాలు లేక రాష్ట్రంలో పరిశ్రమలు, టూరిజం వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.. గతంలో రోడ్లను చూసి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి రాలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎక్కడా కూడా రోడ్లను రెన్యువల్ చేసిన పాపాన పోలేదు.. దీంతో నేడు అదనంగా రోడ్లపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సిన స్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చేశారని..ఏ శాఖలో చూసినా ఏ నిధులు ఎక్కడున్నాయో తెలియని అయోమయస్థితికి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో ఎన్‌డీబీ పనులకు సంబంధించి రాష్ట్ర వాటా నిధులు ఇవ్వక పోవడంతో ఆ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. నాబార్డు నుంచి వచ్చిన నిధులకు కూడా కనీసం యూసీలు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్అండ్‌బీ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేయ డంతోపాటు బిల్లులు చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడివారి కుటుంబాలు రోడ్డున పడ్డ దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సౌకర్యవంతమైన రోడ్లతోనే పారిశ్రామిక వెలుగులు

నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సహకారంతో రూ.75 వేల కోట్లు జాతీయ రహదారుల పనులు రాష్ట్రానికి తీసుకు రావడంతో పాటు వాటికి కూడా త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పీపీపీ విధానంలో కొన్ని రహదారులను ఎంపిక చేసి రూ.47కోట్లతో ఏజెన్సీల ద్వారా సమగ్ర నివేదికలు రూపొందిస్తున్నామని తెలిపారు. త్వరలో ఈ 1300కి.మీ రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, మార్చి లోపు పనులు ప్రారంభించి గతంలో టీడీపీ హయాంలో మాదిరిగా సౌకర్యవంతమైన రోడ్లను ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లు, మౌలిక వసతుల కల్పన ద్వారా పారిశ్రామికంగా రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నింపేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయని ఏడాది లోపు రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. 161 సీట్లతో భారీ విజయాన్ని అందించిన ప్రజల రుణం తీర్చుకోవడంతో పాటు, ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మోదీ, బాబు, పవన్ త్రయం ఆధ్వర్యంలో రాష్ట్రానికి తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని వివరించారు.

# చేనేత కళాకారులను ప్రోత్సహించాలి : గంటా



భీమిలి (చైతన్యరథం): మధురవాడ శిల్పారామంలో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శనను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత వస్త్ర కళాకారులు రూపొందించిన ఉత్పత్తులను మధ్యవర్తులు లేకుండా నేరుగా విక్రయించుకునేలా ప్రభుత్వం ఇటువంటి వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేసిందని, తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలతో పాటు దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా కళాకారులు వివిధ రకాల ఉత్పత్తులను ఈ మేళాలో అందుబాటులో ఉంచారని అన్నారు. సరసమైన ధరలకు లభించే ఈ ఉత్పత్తులను ప్రజలంతా కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలని గంటా కోరారు.

చేనేత కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం చేనేత కళాకారులకు అనేక సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్ క్రాఫ్ట్ కల్చరల్ సొసైటీ చైర్ పర్సన్ మంజులారెడ్డి, ముఖ్య కార్యనిర్వహణాధికారి వి. స్వామినాయుడు, ఏవో విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ 2047కు మేం సైతం



విజయనగరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడలో స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ 2047ను విడుదల చేయనున్న నేపథ్యంలో ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రతినిధులు తరలివెళ్లారు. వారి వాహనాలను జేసీ సేతు మాధవన్ గురువారం కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్వో శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జిల్లా నుంచి ఐదు బస్సుల్లో వివిధ రంగాలకు చెందిన సుమారు 25 మంది ప్రతినిధులను పంపిస్తున్నామని చెప్పారు. వీరేకాకుండా మరో 60 మంది అత్యంత ప్రముఖులను కూడా ఇతర వాహనాల్లో రాజధానికి పంపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ రామారావు, ఎస్‌డీసీలు మురళీకృష్ణ, సుధారాణి, సీపీవో కార్యాలయం ఏడీ రామలక్ష్మి, డీపీఆర్వో రమేష్, కలెక్టరేట్ ఏవో దేవిప్రసాద్‌లు ఉన్నారు. కాగా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ -2047 విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించేందుకు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాట్లు చేయనున్నారు.

# రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలి : పీవో వి. అభిషేక్




మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఐటీడీపీ పీవో వి.అభిషేక్ ఆదేశించారు. గిన్నెలకోట పంచాయతీలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్లు, వంతెనలు పూర్తిస్థాయిలో నిర్మించి రవాణా కష్టాలు తీర్చుతామన్నారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రూ.14 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గిన్నెలకోట హైలెవెల్ వంతెన పనులను పరిశీలించారు. సంక్రాంతి నాటికి దీనిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వంతెన నిర్మాణానికి అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేస్తామన్నారు. తమలం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పీవో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట గిరిజన సంక్షేమ శాఖ డీఈ ధ్రువకుమార్, ఏఈఈ రాము, తదితరులు వున్నారు.

# రూటు మార్చిన సైబర్ నేరగాళ్లు... విశాఖ కమిషనర్ పేరిట పలువురికి ఫోన్లు



విశాఖపట్నం (చైతన్యరథం): డబ్బులు దోచుకోవడానికి సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడకు తెర లేపారు. ఏకంగా మునిసిపల్ కమిషనర్ పేరుతో ఫోన్ చేసి ఆస్తి పన్ను బకాయిలు, బిజినెస్ పన్నులు వెంటనే ఫోన్ పే ద్వారా చెల్లించాలని అడుగుతున్నారు. 75697 78380 నంబరుతో పట్టణంలో పలువురికి ఫోన్ కాల్స్ వచ్చాయి. ఫోన్ చేసే వ్యక్తి తాను మునిసిపల్ కమిషనర్‌గా పరిచయం చేసుకుంటున్నాడు. బిజినెస్ లైసెన్స్ ఫీజులు బకాయిలు, రెన్యువల్స్, ఇంటి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలని చెబుతున్నాడు. ట్రూ కాలర్‌లో కూడా 'మునిసిపల్ కమిషనర్' అని డిస్‌ప్లే అవుతున్నది. దీంతో నిజంగానే మునిసిపల్ కమిషనర్ ఫోన్ చేశారని పలువురు భావించారు. మాజీ కౌన్సిలర్ రావాడ నాయుడుకి, రామారావుపేటకు చెందిన డాక్టర్ సువర్ణకు ఇదే నంబర్ నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి. డాక్టర్ సువర్ణ ఈ విషయాన్ని మునిసిపల్ వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణకి చెప్పడంతో ఆయన కమిషనర్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. రావాడ నాయుడు కూడా కమిషనర్‌కు ఫోన్ చేసి విషయాన్ని తెలిపారు. పన్నుల కోసం తాను ఎవరికీ ఫోన్ చేయలేదని కమిషనర్ సురేంద్ర చెప్పారు. వెంటనే ఆయన అప్రమత్తమై ఇటువంటి ఫోన్ కాల్స్‌కి స్పందించ వద్దని మునిసిపాలిటీలో ప్రతి ఒక్కరికీ మెసేజ్‌లు పంపారు. ఆస్తి పన్ను, బిజినెస్ పన్ను బకాయిల వసూళ్ల బాధ్యతను ఏ ఒక్క డిజిటల్ ప్లాట్‌ఫామ్‌కు ఇవ్వలేదని, పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి పెదబొడ్డేపల్లిలోని మునిసిపల్ కార్యాలయానికి నేరుగా వచ్చి పన్నులు చెల్లించాలని కోరారు. ఇటువంటి ఫోన్ కాల్స్ వస్తే తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మునిసిపల్ కమిషనర్ పేరుతో ఫోన్ చేసిన వారిపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశామని కమిషనర్ తెలిపారు.త

# ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులు : ఎం.వి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ అభివృద్ధిపై దృష్టి పెట్టారని, ఆయన నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో జరిగే ప్రాజెక్టులు ఉండాలని సంస్థ చైర్‌పర్సన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం ఆయన ఛాంబర్‌లో ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ... ప్రధానంగా విశాఖ అభివృద్ధి కోసం పర్యాటక శాఖతో సమన్వయం చేసుకుని, పర్యాటకులను ఆకర్షించే ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానం చేసేలా రహదారుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని, ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టులు అన్ని గుత్తేదారులకు నిర్దేశించిన గడువు లోగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. అదే సమయంలో పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితిల్లో రాజీ పడవద్దని సూచించారు. త్వరలో అన్ని ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, పరిశీలన చేస్తానని చెప్పారు. ప్లానింగ్ విభాగానికి వచ్చే లేఅవుట్లు, బిల్డింగ్ పర్మిషన్ల మరియు చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ దరఖాస్తుల పరిశీలనలో ఆలస్యం వహించవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే సింగిల్ విండో విధానంపై దరఖాస్తుదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ రెండు విభాగాలకు చెందిన పలు అంశాలపై సమీక్ష చేశారు. ఈ సమీక్షలో చీఫ్ అర్బన్ ప్లానర్ వి.శిల్ప, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బాలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి



శ్రీకాకుళం (చైతన్యరథం): రెవెన్యూ సదస్సులో వచ్చిన భూసమస్యలు పీజీఆర్ఎస్‌లో నమోదుచేసి క్లియర్‌చేయాలని, ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహనరావు కోరారు. మండలంలో వెంకమ్మపేటలో జరిగిన సదస్సులో రైతుల నుంచి వస్తున్న వినతులపై తహసీల్దార్ చిన్నారావు నుంచి అడిగి తెలుసుకున్నారు. తునివాడలో నిర్వహించిన సదస్సులో చీపురపల్లి ఆర్డీవో జీవీ సత్యవతి మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కారానికి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా వెంకమ్మపేట మాజీ సర్పంచ్ బుగత సత్యనారాయణ ఇటీవల మృతిచెందడంపై కోండ్రు మురళీమోహనరావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని

శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకు మారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి కోరారు. గురువారం శృంగవరపుకోటలో జరిగిన రెవెన్యూ సదస్సును ఆర్డీవో దాడ్ల కిర్తి కూడా పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.అరుణకుమారి, టీడీపీ మండలాధ్యక్షుడు జీఎస్‌నాయుడు, ఎల్.కోట మాజీ జెడ్పీటీసీ కరెండ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

# డెంగీ, చికెన్ గున్యాలపై అవగాహన కార్యక్రమం




గాజువాక (చైతన్యరథం): 74వ వార్డు మార్వెల్ స్కూల్ ఆవరణంలో ఫ్రైడే డ్రైడే మలేరియా, డెంగీ, చికెన్ గున్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా 74వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కదోమ కాటు వల్ల రోగాలు వస్తున్నాయి. కావున మనమందరం మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ 6 జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, బయాలజిస్ట్ సాంబమూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# ఏపీలో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్

- **కేంద్ర న్యాయ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ వెల్లడి**
- **లోక్‌సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం**



దిల్లీ/ ఏలూరు (చైతన్యరథం): గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌తో సహా, ముఖ్యంగా ఏలూరు జిల్లాలో దేశవ్యాప్తంగా ఎన్ని సివిల్, క్రిమినల్ కేసుల పెండింగ్‌లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల విభజన తర్వాత ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా కోర్టులను ఏర్పాటు చేయడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని, న్యాయస్థానాలలో ఖాళీల సంఖ్య, వాటి భర్తీకి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర చట్టం, న్యాయ మంత్రిత్వ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అందించిన సమాచారం ప్రకారం అక్టోబర్ 31 వరకు ఏలూరు జిల్లాలో 65,848 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి బదులిచ్చారు. కోర్టుల్లో హాళ్లు, రెసిడెన్షియల్ యూనిట్లు, న్యాయవాదుల హాళ్లు, టాయిలెట్ కాంప్లెక్స్‌లు, డిజిటల్ కంప్యూటర్ రూమ్ వంటి ఐదు విభాగాలకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని, 1993-94 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ.272.2395 కోట్లు విడుదలయ్యాయని, ప్రస్తుతం ఏపీలో 648 కోర్టు హాళ్లు, 600 రెసిడెన్షియల్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, అదనంగా 84 కోర్టు హాళ్లు, 16 రెసిడెన్షియల్ యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయని మంత్రి తెలిపారు. న్యాయస్థానాల్లో మౌలిక వస్తువుల కల్పనకు కేంద్ర ప్రాయోజిత పథకం ప్రారంభించినప్పటి నుండి 11571.57 కోట్లు విడుదల చేసినట్లు, కోర్టుహాళ్ల సంఖ్య 30.06.2014 నాటికి 15,818 నుండి 31.10.2024 నాటికి 23,590కి పెరిగిందని, 30.06.2014 నాటికి 10,211 నుండి ఈ పథకం కింద 202.10 నాటికి 21,076కి పెరిగిందని మంత్రి బదులిచ్చారు. న్యాయ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ మొదలైన తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరచాలని భావిస్తున్నామని మంత్రి లిఖితపరంగా తెలిపారు.

సుప్రీంకోర్టులో 64 మంది న్యాయమూర్తులు, హైకోర్టులలో 999 మంది కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారని, 767 మంది అదనపు న్యాయమూర్తులు పర్మినెంట్ అయ్యారని, 2014 మేలో 906గా ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ఇప్పటి వరకు 1122కు పెరిగిందని, జిల్లా, సబార్డినేట్ కోర్టులలో ఖాళీల భర్తీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, హైకోర్టుల పరిధిలోకి వస్తుందని మంత్రి ప్రకటించారు. 2015 ఏప్రిల్‌లో జరిగిన ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో ఆమోదించిన తీర్మానం ప్రకారం ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న కేసులను క్లియర్ చేయడానికి మొత్తం 25 హైకోర్టులు, జిల్లా కోర్టుల పరిధిలో కమిటీలను ఏర్పాటు చేశారని, పద్నాలుగో ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో క్రూరమైన నేరాల కేసులను పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్లు, మహిళలు, పిల్లలు మొదలైన కేసులను 862 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు విచారణ కోసం పనిచేస్తున్నాయని, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధించిన క్రిమినల్ కేసులను వేగంగా ఛేదించడానికి పది ప్రత్యేక న్యాయస్థానాలు, తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పనిచేస్తున్నాయని, అత్యాచారం, పోక్సో చట్టం పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడం కోసం దేశవ్యాప్తంగా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి సమాధానం ఇచ్చారు. 30.09.2024 నాటికి 408 ప్రత్యేక పోక్సో కోర్టులతో సహా 750 ఎఫ్‌టీఎస్‌సీలు దేశవ్యాప్తంగా 2,81,000 కంటే ఎక్కువ కేసులను పరిష్కరించినట్లు, కోర్టులలో పెండింగ్ కేసులు తగ్గించడానికి ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ సవరణ చట్టం, 2018, వాణిజ్య న్యాయస్థానాల (సవరణ) చట్టం, 2018, వంటి చట్టాలను సవరించిందని, గత నాలుగు ఏళ్లలో జాతీయ లోక్ అదాలత్‌లో 21,73,26,129 కేసులు పరిష్కారమైయాయని మంత్రి తెలిపారు.

# 800 కిలోల గంజాయి స్వాధీనం



రామభద్రపురం (చైతన్యరథం): మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.20 లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసు వివరాలను రామభద్రపురం పోలీసు స్టేషన్లో విలేకరులకు వెల్లడించారు. కొట్టక్కిలోని చెక్ పోస్టు వద్ద గురువారం ఉదయం ఒడిశా నుంచి వస్తున్న బొగ్గు లారీ, రెండు వ్యానులను తనిఖీ చేయగా సరకు బయటపడిందన్నారు. లారీలో 600 కిలోలు, మిగిలిన రెండు వాహనాల్లో 200 కిలోల చొప్పున సరకు ఉందన్నారు. ముగ్గురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని సీఐ నారాయణరావు, ఎస్సై ప్రసాదావు విచారిస్తున్నారని చెప్పారు. వీరిలో ఇద్దరు మధ్యప్రదేశ్, ఒకరు ఒడిశా ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు డీఎస్పీ చెప్పారు.

# విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే వేగుళ్ల సమీక్ష

- **ప్రతి గ్రామానికి 24 గంటల విద్యుత్ అందించేలా చర్యలు**

మండపేట (చైతన్యరథం): ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు విద్యుత్ ఉద్యోగులతో పార్టీ క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిపారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి 24 గంటల విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. ఎక్కడా లోవోల్టేజ్ మాట వినపడకూడదని, అవసరమైన మేరకు విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమీక్ష ముగిసిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఆయనను సత్కరించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ డీఇ రత్నాలరావు, ఏడీఈలు మురళీధర్, శ్రీధర్, ఏఈలు మునిరవికుమార్, సాంబశివరావు, ఈశ్వరరావు, సురేష్, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : గోరంట్ల బుచ్చయ్యచౌదరి




రాజమహేంద్రవరం (చైతన్యరథం): భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. కాతేరులో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన విచ్చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను కబ్జా చేశారని, వాటిని రెవెన్యూ సదస్సుల ద్వారా గుర్తించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి, తహశీల్దారు కుమార్‌బాబు, టీడీపీ నాయకులు మత్యేటి ప్రసాద్, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, బిక్కిన సాంబశివరావు, గంగిన తిరుమలరావు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించాలి

గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పని చేయాలని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ జి.ప్రసంగిరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభి వృద్ధి, లక్ష్యాలపై రెండురోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో మొదటి రోజు గురువారం ఆయన ప్రారంభించారు. అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, సంక్షేమాభివృద్ధి పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రయోజనం చేకూర్చేం దుకు గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించాలన్నారు. 2020-30 నాటికి అన్ని స్థానిక ప్రభుత్వాలు సుస్థిర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీలు, సచివాలయాల సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు సామర్థ్య పెంపుదలకు కృషి చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామ, మండల, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు.

# సానా సతీష్‌కు అభినందనల వెల్లువ



కాకినాడ / విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాజ్య సభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన సానా సతీష్ మర్యాదపూర్వకంగా ఎంపి కేశినేని శివనాథ్‌ను శుక్రవారం గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సానా సతీష్‌కి ఎంపి కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), టీడీపీ రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు సూరపనేని సురేష్ పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలను మచిలీపట్నం లేదా విజయవాడలో ఏర్పాటు చేయాలి

- **ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ సూచన**



గన్నవరం (చైతన్యరథం): మహనీయులు పుట్టినిల్లు కృష్ణాజిల్లా అని... ఆ జిల్లా వ్యక్తిగా రైతులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గంలోని నిడమానూరు గ్రామంలో శుక్రవారం 29.50 లక్షల మేర నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత శాస్త్రోక్తంగా పూజలు జరిపి రిబన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ... ఏ లక్ష్యాలతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఏర్పాటయ్యిందో ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యవర్గం, అధికారులు పని చేయాలని సూచించారు. ఎంతో చరిత్ర ఉన్న కృష్ణాజిల్లా ఆరు నియోజకవర్గాలకు పరిమితం కావడం బాధాకరమని అన్నారు. కృష్ణాజిల్లాకు చెందిన మహనీయుల విగ్రహాలను మచిలీపట్నంలో కానీ విజయవాడలో కానీ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు తన వంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. తాను కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ గా పనిచేసిన సమయంలో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 15 కోట్ల ఉన్న ఆదాయాన్ని 60 కోట్లకు తీసుకువెళ్లి దేశంలో రెండో స్థానంలో నిలిపానని చెప్పారు. 100 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనని తెలిపారు. అన్న నందమూరి తారకరామారావు స్ఫూర్తితో సంస్కరణలకు శ్రీకారం చుట్టి బ్యాంకును అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్, మేనేజర్ రంగా రాజు, సూపర్వైజర్ రమేష్, స్టాఫ్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి

● గుడ్లవల్లేరు మండలం చంద్రన్న కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని.. ఒక్కరోజులో ఏళ్ల తరబడి తిష్ట వేసుకున్న సమస్యల పరిష్కరించడం సాధ్యం కాదని... ప్రజలు అర్థం చేసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. గుడ్లవల్లేరు మండలం చంద్రన్న కాలనీలో ఏపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తొలివిడతగా కాలనీలోని ప్రధాన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సమస్యలు సావధానంగా విని... పరిష్కారానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... గుడివాడ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం మరియు, అభివృద్ధి పనుల నిమిత్తం సీఎం చంద్రబాబును 13 సార్లు కలిసినట్లు వెల్లడించారు. రాష్ట్రం మొత్తం మీద సీఎం చంద్రబాబును ఇన్ని సార్లు కలిసిన ప్రజా ప్రతినిధిని తానే కావచ్చని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గుడివాడ అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రతి చోటికి వెళ్లి నిధులు సాధించుకు వస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రజలకు తెలియజేశారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్రం దారుణ స్థితిలో ఉందని.. పరిస్థితులన్నీ చక్కదిద్ది అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని తీసుకెళ్ళేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఒక్కరోజులో మార్పు సాధ్యం కాదని ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల కూడా అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము అన్నారు. చంద్రన్న కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జనవరి నెలలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము ప్రకటించడంతో.... స్థానిక ప్రజలు చప్పట్లు కొడుతూ హర్షం వ్యక్తం చేశారు.

## బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

మంగళగిరి (చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పేషీకి ఫోన్ చేసి పవన్ కల్యాణ్‌ను చంపేస్తానని బెదిరించిన నెల్లూరుకు చెందిన మల్లికార్జునరావుపై మంగళగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. తాడేపల్లి మండల జనసేన అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై ఈనెల 10న కేసు నమోదు చేశారు. 11న పోలీసులు అతడి అరెస్టు చేసి మంగళగిరి పోలీసుస్టేషన్కు తరలించారు. అనంతరం 41ఎ నోటీసు ఇచ్చి పంపారు. మల్లికార్జునరావు వినియోగించిన ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఆ ఫోన్ నుంచి ఎవరెవరికి బెదిరింపు కాల్స్ చేశాడనే అంశంపై కాల్ డేటా సేకరిస్తున్నారు. ఈనెల 7న జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఉదయం 9:40 గంటల సమయంలో ఫోన్ చేసి తన వద్ద తుపాకీ ఉందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను చంపేస్తానని బెదిరించడంతో జనసేన మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని సీఐ వినోద్ తెలిపారు.

## స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా విజన్ 2047

● టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ 2047 రూపొందించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన స్వర్ణాంధ్ర-2047 బహిరంగ సభకు చుట్టుగుంట సెంటర్ నుండి పశ్చిమ నియోజకవర్గం నుండి ప్రజలు బయల్దేరి వెళ్లారు. తొలుత ఈ బస్సులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పచ్చ జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... శాశ్వతమైన అభివృద్ధికి, సుసంపన్నమైన భవిష్యత్తుకు ఈ విప్లవాత్మక స్వర్ణాంధ్ర ప్రణాళిక ఒక దిశానిర్దేశం చేస్తుందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన నవ్యాంధ్రప్రదేశ్‌ను నిర్మించడానికి 10 సూత్రాలైన పేదరిక నిర్మూలన, ఉపాధికల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికి నీటి భద్రత, రైతు వ్యవసాయ సాంకేతికత, లాజిస్టిక్, ఇంధనాల వ్యయ నియంత్రణ, పరిపూర్ణ ఉత్పదన, స్వచ్ఛాంధ్ర, సమగ్ర సాంకేతికతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అత్యంత ముఖ్యమైన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురంగి శ్రీను, ఆళ్ళ హరి, కదరి సంజయ్, శివ, బాబ్జి, ఆంజనేయులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ చారిత్రక ఘట్టం

● విజన్ డాక్యుమెంట్ పుస్తకంపై సంతకం చేసిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యం. పది సూత్రాలు - ఒక విజన్‌తో రూపొందిన స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ ఒక చారిత్రత్మకమైన ఘట్టమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపి కేశినేనిన శివనాథ్ పాల్గొన్నారు. సభా ప్రాంగణానికి విచ్చేసిన సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఎంపి కేశినేని శివనాథ్ మంత్రులు, అధికారులతో కలిసి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆ విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లతో పాటు ఎంపి కేశినేని శివనాథ్ కూడా సంతకం చేశారు. ఈ సభా ప్రాంగణం దగ్గర ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... వికసిత్ భారత్ -2047లో భాగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీను తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యమన్నారు. 2047నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కానున్న సందర్భంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్‌కి పిలుపునిచ్చారని తెలిపారు. 2047కి ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టడమే వికసిత్ భారత్ ధ్యేయమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సామర్థ్యంతో దేశ ప్రగతి, ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లాంటి యువనాయకుల భాగస్వామంతో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యం ఖచ్చితం సాధ్యమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు మార్గనిర్దేశంలో 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ప్రజలు కూడా భాగస్వాములుగా మారి కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు పలువురి పరామర్శ

మచిలీపట్నం (చైతన్యరథం): మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు వెంకటరమణ గుండెపోటుతో మృతి చెందడంతో మంత్రి రవీంద్రను పలువురు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ రైస్మిల్ యంత్రాల తయారీ వ్యాపారం నిర్వహించే వెంకటరమణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్టీసీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, బోడే ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు జగన్నాధరావు(బుల్లయ్య), బాబాప్రసాద్, బండి రామకృష్ణ తదితరులు మంత్రి నివాస గృహంలో ఉంచిన వెంకటరమణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్న రవీంద్ర.. తన సోదరుని పాడే మోశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అవనిగడ్డ టీడీపీ నేతలపై కేసులు కొట్టివేత



అవనిగడ్డ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం హయాంలో టీడీపీ నాయకులపై పెట్టిన కేసులను కొట్టివేస్తూ గురువారం స్థానిక న్యాయస్థానం తీర్పునిచ్చింది. దీంతో టీడీపీ శ్రేణులు కోర్టు బయట రహదారిపై ఆనందం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో స్థానిక వంతెన కూడలిలో టీడీపీ నాయకులు జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా వారిపై కేసులు పెట్టారు. ఈ కేసులో తగిన ఆధారాలు చూపించ కపోవడంతో న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జగన్ అనే దుర్మార్గుని పాలనలో ప్రజల హక్కులకు భంగం కలగడంతో అనేక పోరాటాలు చేశామన్నారు.

చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేస్తే రాష్ట్రంతోపాటు తెలంగాణ, ప్రపంచ దేశాల్లో నిరసనలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. కర్రా సుధాకర్, మండలి ఉదయభాస్కర్, మండలి రామ్మోహన్రావు, యలవర్తి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల బాగోగులు చూడడమే చంద్రబాబు లక్ష్యం

● ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): నేడు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతమని, ఈరోజు ఏపీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన రోజు అని కొనియాడారు. స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. నాడు చంద్రబాబు ఇంటర్నెట్ అంటే నవ్వారని, ఇవాళ పంప్‌సెట్‌ను కూడా ఇంటర్నెట్ ద్వారా నడిపిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాల్లో అత్యధికంగా సంపాదించే జాబితాలో తెలుగువాళ్లు ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబు అన్నారు.

పరిపాలన అంటే ప్రజాభవన్‌ను కూల్చేయడం కాదని, ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించే వాడే నిజమైన నాయకుడు అని చంద్రబాబు లాంటి నాయకుడు ఉన్నందుకు తెలుగుజాతి గర్వపడుతోందన్నారు. చంద్రబాబు వ్యక్తిగత లక్ష్యాలేవీ లేవు అని, ప్రజల బాగోగులు చూడడమే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్లు, ఐటీ, డ్రిప్ గురించి 30 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు అని సౌమ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## రోడ్ల పునరుద్ధరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

◆పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్, ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): బెస్తవారిపేట మండలంలోని కోనపల్లె రోడ్డు, కొత్తపల్లె గ్రామం వద్ద జరుగుతున్న రోడ్డు పునరుద్ధరణ (ప్యాచ్ వర్క్) పనులను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా గుంతల రోడ్లను పూడ్చే కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గంలో ప్రారంభమైన ప్యాచ్ వర్క్ పనులను మంత్రి, స్థానిక ఎమ్మెల్యేతో పాటు పరిశీలించి రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 28 వేల కిలోమీటర్ల రోడ్ల పునరుద్ధరణకు రూ. 861 కోట్లు నిధులు విడుదల చేసి 3 విడతలుగా పనులు మొదలు పెట్టామని, అందులో భాగంగా నేడు ఆర్.కొత్తపల్లె గ్రామ సమీపంలో జరుగుతున్న పనులను పరిశీలించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను నిర్మించటమే ఎన్డీయే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ, డీఈ, సంబంధిత అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా

# గ్రీన్ సిటీగా కుప్పం

◆ముమ్మరంగా పనులు

◆మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కుప్పం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే కుప్పం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారంతో పనులన్నీ వేగవంతంగా చేస్తున్నామన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తక్కువ సిబ్బందితో 100 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పిడి వికాస్ మర్మత్ ఆదేశాలమేరకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 6 రకాల సర్వేలు చేపడుతున్నామన్నారు. అందులో రెండు సర్వేలు 100 శాతం పూర్తి అయ్యాయని అన్నారు. సిబ్బంది హాజరులో జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ మొదటి స్థానంలో ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలందరూ సులువుగా పొందేందుకు ఎన్పీసీఐ సర్వే త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. డేటా ఎవరి చేతిలో ఉంటే వారే రాజు అని ముఖ్యమంత్రి తెలిపినట్లుగా తానుకూడా ప్రజల పూర్తి వివరాలను సేకరిస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఏఐ టెక్నాలజీని ప్రవేశ పెడుతోందని, జనవరి 1 తేదీ లోపు వాట్సాప్ ద్వారా ప్రజలకు 100 సేవలను అందించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతుందని అన్నారు. ఇప్పటి వరకు కుప్పం మున్సిపాలిటీలో 50 శాతం పనులు మాత్రమే పూర్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలోపు పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేస్తామన్నారు. నవంబర్ నుండి ఫిబ్రవరి నెలల్లో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, ప్రజలు కాంచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. దోమతెరలను వాడాలని, మున్సిపాలిటీ పరిధిలో మంగళ, శనివారాల్లో దోమలనివారణ మందును పిచికారీ చేస్తామన్నారు. రానున్న కాలంలో కుప్పంను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని, అందులో భాగంగా అన్ని రకాల మొక్కలతో పాటు నీడనిచ్చే చెట్లను నాటుతున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. పశువులు మొక్కలను తినకుండా పశువుల యజమానులు తమకు సహకరించాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో దొంగ సర్టిఫికెట్లు కుప్పం నియోజకవర్గంలో చెలామణి అవుతున్నాయని తెలిసి, మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి దొంగ సర్టిఫికెట్లకు తావు లేకుండా గట్టి చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు దాము, జాకీర్, ఎంఆర్ సురేష్, సోము, సురేష్ నాయుడు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాకూ అవకాశాలివ్వండి

◆ఎమ్మెల్యే కురుగొండ్లను కలిసిన జనసేన నాయకులు



వెంకటగిరి (చైతన్యరథం): కూటమి బంధంలో భాగంగా జనసేన తరుపున సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేయడానికి తమకు కూడా అవకాశం కల్పించాలని ఆ పార్టీ నేతలు కోరారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను శుక్రవారం నెల్లూరు, కలువాయి, రాపూరు, వెంకటగిరి తదితర ప్రాంతాలకు చెందిన నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, చిరంజీవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ప్రసాద్ గుర్రం కిషోర్, పవన్, తోట కిష్టయ్య, అనిల్ రామారావు, జంపాల ప్రకాష్, చాముండి రాధమ్మ, కలవాయి మండలం నాయకుల మాలే హరి ప్రసాద్, సురేష్, రాపూరు మండలానికి చెందిన రాజేష్ జల్లెల కొండాపురం కస్తూరి, రాపూరు మండలం జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉన్నారు. జనసేన పార్టీ తరపున నియోజవర్గ స్థాయిలో మండల స్థాయిలో ఎన్డీఏ కూటమిలో నాయకులకి కార్యకర్తలకి నీటి సంఘాలలో కూడా అవకాశం ఇవ్వాలని కోరారు.



## టీడీపీలోకి వైసీపీ శ్రేణులు

◆శాలువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరులు

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కొమ్మరపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు షేక్ సంధాని బాషా, సిహెచ్ సురేష్ నాయుడు, దొడ్ల సుబ్రహ్మణ్యం యాదవ్, కే హరనాథ్, సిహెచ్ నాగేశ్వర రావు, డి వెంకట స్వామి, వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మన్నెం గోపి నాయుడు, వేణు, నెట్టెం మహేష్, వినోద్, షరీఫ్, ప్రసాద్ నాయుడు, పి. నాగార్జున, మురళి, అనిల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టీడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## పార్కుల నిర్వహణ బాధ్యత మునిసిపాల్టీలకు ఇవ్వండి

◆అటవీ శాఖాధికారులకు దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సూచన

దర్శి, (చైతన్యరథం):ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ అందించే విధంగా పట్టణంలో పార్కులను అభివృద్ధి చేస్తామని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని కురిచేడు రోడ్డులోని ఎన్టీఆర్ పల్లెవనం పార్కును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో వసతులను పరిశీలించారు. దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, రేంజ్ ఆఫీసర్ అమర, మున్సిపల్ కమిషనర్ మహేష్ తో కలిసి పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ఎన్టీఆర్ పల్లెవనం పార్కు అటవీ శాఖ పరిధిలో ఉందన్నారు. నిర్వహణ బాధ్యతలు నగరపాలక సంస్థకు అప్పచెప్పాలని అటవీ శాఖ అధికారులను ఆమె కోరారు. పార్కు కేవలం పగటి పూట మాత్రమే తెరుస్తున్నారని ప్రజలందరికీ ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్ది మరికొన్ని వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సాయంత్రం కూడా పార్కు తెరిచే విధంగా సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. మహిళలు, పెద్దలు వాకింగ్ ట్రాక్ వినియోగించుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వసతులు కల్పించాలని అన్నారు. పిల్లలు ఆటలాడుకునే విధంగా మరికొన్ని క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ సహకారంతో జిమ్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సిబ్బంది పెండింగ్ జీతాలు చెల్లించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సాయంత్రం పూట పార్కులో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్ ఏర్పాటు చేసి పోలీసు గస్తీని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అసాంఘిక శక్తులు, అల్లరి మూకలు, ఆకతాయిలు పార్క్ వైపు రాకుండా భద్రత కల్పిస్తామన్నారు. మరికొన్ని పార్కులను కూడా దర్శి పట్టణ ప్రజలకు అవసరానికి అనుగుణంగా తీర్చిదిద్దుతామని డాక్టర్ లక్ష్మీ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖామంత్రి నారాయణ సహకారంతో దర్శి నగర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో దర్శి పట్టణం లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం నుండి మరిన్ని నిధులు

◆ఆకస్మిక సందర్శనలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి (చైతన్యరథం): స్థానిక రైల్వే స్టేషన్‌ను శ్రీకాళహస్తి శాసనసభ్యులు, రైల్వే స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి వసతులపై ఆరా తీశారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దానికి తగిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ను మరింత అభివృద్ధి పరిచి విస్తరింప చేయాలని తెలిపారు.




# భూ సమస్యల పరిష్కారమే రెవిన్యూ సదస్సు లక్ష్యం

◆ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టీకరణ



ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రజల భూసమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన ప్రజలు ఇచ్చిన భూ సమస్యల దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. గ్రామంలోని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక గ్రామ నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పలు రకాల సమస్యలపై 16 దరఖాస్తులు అధికారులకు ఇచ్చామని, 4 అక్కడికక్కడే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి సమక్షంలో పరిష్కారం చూపారు. మిగిలిన సమస్యలను 45 రోజుల లోపల పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మండల తాసిల్దార్ గంగయ్య, పలు శాఖల అధికారులు, యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### పట్టణాభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే వరద సమీక్ష

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి మున్సిపల్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐదు ప్రధాన కాలువల్లో భవిష్యత్తులో కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సంబంధిత కన్సల్టెన్సీని ఆదేశించారు. పోలవరంలోని మున్సిపల్ లేఅవుట్ అభివృద్ధి చేస్తూ వేలంపాట ద్వారా



విక్రయించాలని ఆదేశించారు. పట్టణంలోని ఐదు ప్రధాన కాలువలు మడూరు కాలువ, కొత్తపల్లి కాలువ, ప్రొద్దుటూరు ఛానల్ 1, ప్రొద్దుటూరు ఛానల్ 2, దొరసానిపల్లె ఛానల్‌పై ఉన్న మార్కింగ్ తొలగించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా పట్టణంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక, అధికారులు, కన్సల్టెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## కల్లూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల (చైతన్యరథం): ఎన్డీఏ ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని రైతుసేవా కేంద్రాల్లో అమ్ముకుని గిట్టుబాటు ధరలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ములపాకలో కరెంట్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా

మైదుకూరు (చైతన్యరథం): ఖాజీపేట మండలం చమళ్లపల్లె పంచాయతీలోని ములపాక గ్రామంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో కరెంట్ సమస్య పరిష్కారమైంది. ములపాక గ్రామంలో కొంతకాలంగా కరెంటు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సమస్యను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ములపాక గ్రామంలో విధ్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వారు వెంటనే స్పందించి ములపాక గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ములపాక మాజీ సర్పంచ్ బొక్కన సుబ్బరాయుడు, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## సీఎం చంద్రబాబు సారధ్యంలోనే ఉర్దూ భాష అభివృద్ధి

◆టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విఎస్ అమీర్‌బాబు స్పష్టీకరణ

కడప (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోనే రెండో అధికార భాషగా ఉర్దూను చేశారని, చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న సమయాలలోనే ఉర్దూ భాష అభివృద్ధి జరుగుతూ ఉర్దూ కార్యక్రమాలు రాష్ట్ర మొత్తం జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్. అమీర్ బాబు అన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న అవార్డు గ్రహీతలకు అన్వర్ హాజీ తమ సంస్థ ఆమీర్ అల్ నిషా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమీర్‌బాబు, టీడీపీ నాయకులు అప్సర్ ఖాన్, నాసార్ అలీ, అబ్దుల్ రాయల్, కరీముల్లా, సంఘ సేవకుడు సలావుదిన్, కవులు సత్తార్ సాహిర్, అంజాద్ అలీ . సత్తార్ ఫైజి, జమాల్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

-ఎంపీడీవో కిరణ్‌కుమార్‌రావు ఆదేశం

చెన్నూరు (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల అభివృద్ధి కోసం ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సుస్థిరాభివృద్ధిని సాధించాలని ఎంపీడీవో బి. కిరణ్ కుమార్రావు కోరారు. గ్రామంలో వసతులు, ప్రణాళికలు అనే అంశంపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రభుత్వం 17 లక్ష్యాల నిర్దేశించిందని, ఇందులో పేదరికం నిర్మూలించడం, ఆకలి బాధను నివారించి, ఆహార భద్రతను కల్పించి పోషకాన్ని మెరుగుపరచడం , ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాల పెంపు , నాణ్యమైన విద్య , లింగ సమానత్వం సాధించి మహిళా సాధికారతను పెంపొందించడం, అందరికీ తాగునీటి వసతి కల్పించడం, పారిశుధ్యం పెంపొందించడం, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చౌకగా సుస్థిర వనరుల అందించడం , గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థిక అభివృద్ధి పరిశ్రమల ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, అసమానతలు తొలగింపు, సుస్థిర నగరాలు సమూహాలు, బాధ్యతాయుతమైన వినియోగం, ఉత్పత్తి వాతావరణ పరిరక్షణ, సముద్ర జీవుల పరిరక్షణ ,నేలపై జీవుల పరిరక్షణ ,శాంతి న్యాయం బలమైన వ్యవస్థలు పక్షాల సాధనకు భాగస్వామ్యాలు



ఇటువంటి వాటితో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో సాధించవచ్చు అని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా సామాజిక ఆర్థిక పరిణామాలు , సుస్థిరాభివృద్ధిని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అలాగే పరిశోధనలు సాంకేతికంలో అభివృద్ధి ,పరిశ్రమల సుస్థిరత , గ్రీన్ టెక్నాలజీలు , పర్యావరణ ప్రభావాలు తగ్గించడం , మరింత సమర్థవంతమైన పారిశ్రామిక విధానాలు, అంతర్జాతీయ సహకారంతో పరిశ్రమల అభివృద్ధి కోసం సాంకేతిక సహాయం, ఈ లక్ష్యాలను సాధించేందుకు తగువిధంగా అవకాశం పెంపొందించుకునే విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ పి ఓ ఆర్ డి సురేష్‌బాబు, మండల అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం

అట్లూరు ఎస్సై రామకృష్ణ హెచ్చరిక

అట్లూరు (చైతన్యరథం): నేర నియంత్రణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై నిఘా పెట్టామని ఆయన తెలిపారు. అనధికారికంగా మద్యం విక్రయాలు చేపట్టే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు.

